## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَكَذَّبَ بِهٖ قَوْمُكَ وَهُوَ الْحَقُّ ط
قُلْ لَّسْتُ عَلَيْكُمْ بِوَكِيْلٍ

**అనువాదం: నీ జాతి దానిని నిరాకరించెను. వాస్తవమునకు అదే సత్యము. “ నేను మీకు పర్యవేక్షకునిగాను” అని నవు అనుము. (అల్ అన్ఆమ్: 67).**


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

సంపుటి: **7**
సంచిక : **32**
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**11 ఆగష్టు 2022 క్రీ, శ. 12 మెహర్రం 1444 హి,ఖ. 11 జహూర్ 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

అల్లాహ్ తమ దయానుగ్రహముతో తమ వాగ్దానమును పూర్తి చేసెను. తమ ప్రవక్త భవిష్యవాణి పూర్తి కావటంలో ఒక నిమిషపు వ్యత్యాసము కూడ రానివ్వలేదు.

**(హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశములు:-)**

ఒక దాసుని సార్వజనిక లాభముకై ప్రత్యేకించి ఇస్లాం సందేశమును ప్రకటించుటకు, హజ్రత్ ఖైరుల్ అనామ్ కాంతిని వ్యాపింప జేయుటకు, ముస్లింల సహాయార్థము, వారిఅంతర్గతమును శుభ్రపరచు ఉద్దేశము తో ప్రపంచమునకు పంపెను. ఇస్లాం రక్షకుడైన అల్లాహ్ నేను శాశ్వతముగా ఖురాన్ బోధను రక్షింతునని, దానిని కాంతిహీనముగా, ప్రకాశము లేనిదిగా మారనివ్వనని వాగ్దానము చేసిన, ఆ అల్లాహ్ ఈ అంధాకారము నుంచి, ఈ అంతర్గత, బాహ్య ఉపద్రవములు, పీడనములను చూచి కూడ మౌనము వహించి తమ పవిత్ర సందేశము లో చేసిన వాగ్దానమును మైమరిచి యుండినచో ఆశ్చర్యపడవలసియుండెను. ఈ పవిత్ర ప్రవక్త స్పష్టమైన ఈ భవిష్యవాణి “ప్రతి శతాబ్దపు అంతములో ఈ ధర్మమును పునరుద్ధరించుటకు అల్లాహ్ ఒక దాసున్ని పుట్టించును” పూర్తి కానిచో ఆశ్చర్య పడవలసియుండె నని మరోసారి ప్రకటింతును.

కనుక ఆశ్చర్యపడే బదులు వేల కృతజ్ఞతలు తెలుపుచు విశ్వాసము, నమ్మకమును పెంచుకోవలసిన సమయమిది. ఎందుకనగా అల్లాహ్ తమ దయానుగ్రహముతో తమ వాగ్దానమును పూర్తి చేసెను. తమ ప్రవక్త భవిష్యవాణి పూర్తి కావటంలో ఒక నిమిషపు వ్యత్యాసము కూడ రానివ్వలేదు. కేవలము భవిష్యవాణిని పూర్తి చేసి చూపించుటయే గాక భవిష్యత్తులో వేల భవిష్యవాణుల, మహాత్యముల ద్వారములు తెరచివేసెను. మీరు విశ్వాసులే అయినచో కృతజ్ఞతలు తెలుపుము. కృతజ్ఞతా సాష్టాంగముతో ఒనరించుము. ఎందుకనగా ఆ కాలము కొరకు నిరీక్షించుచు మీ పూర్వీకులు, తాతముత్తాతలు దివంగతులైరి. అసంఖ్యాక ఆత్మలు ఆకోరికలోనే పయనమైనవి. ఆ సమయము మీరు పొందిరి, మరిప్పుడు దానిని ఆచరించుట, చేయక పోవుట, దాని నుండి లాభము పొందుట, పొందకపోవుట మీ చేతులలో నున్నదని. దీనిని నేను పదే పదే ప్రకటింతును, దీనిని వెలువరించుటకు నేను వెనుకాడను. అదేమనగా సమయానుకూలంగా మానవుల సంస్కరణ కొరకు ధర్మమును హృదయాలలో పునరుద్ధరించుటకు పంపబడినవాడను నేనే.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2065) హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హా ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఇల్లాలు తన ఇంటి సంపదను వృధా ఖర్చులు చేయకుండా దైవ మార్గంలో ఖర్చు చేసినచో అందుకు ప్రతిఫలమును తప్పకుండా పొందు తుంది. ఖర్చు చేసినందుకు ఆ ఇల్లాలుకు, సంపాదించినందుకు ఆమే భర్తకు, నగదును జమా చేసిన వారికి ఇలా ప్రతి ఒక్కరికి పుణ్యఫలం లభిస్తుంది. ఏ ఒక్కరికి కూడ ప్రతిఫలం తగ్గదు.

(2066) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒక గృహిణి తన భర్త అనుమతి లేకుండా దైవ మార్గంలో ఖర్చు చేసిన కూడ ఆమేతో పాటు ఆమే భర్తకు కూడ సగం ప్రతిఫలం లభిస్తుంది. (బుఖారి)

ఎవరైతే అధికారాన్ని, ప్రభుత్వాన్ని చేజిక్కుంచు కుంటారో వారు ప్రాపంచిక వ్యవస్థలు సమర్థుల చేతిలోనే ఉండాలని సాకూను చూపుతుంటారు.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అన్నహల్ అధ్యాయపు 72 వ సూక్తి **వల్లాహు ఫజ్జల బఅజకుం అలా బఅజిన్ ఫి ర్రిజ్ఖి ఫమ అల్లజీన ఫుజ్జిలూ బి రాద్ది రిజ్ఖిహిం అలా మా మలకత్ అయిమానుహుం ఫహుం ఫీహి సవాఉన్ అఫ బి నిఅమతి ల్లాహి యజ్హదూన్** ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: (గత సంచిక తరువాత)

ఇలాంటి సమయంలో కేవలం ఒక ప్రవక్తయే సార్వజనికుడిగా నిలుచును. ఆ ఆంశాలను సరిచేయును. వారు అవతరించిన సమయంలో తమకు తాము పండితులము అని గర్వించుకునేవారు వారిని గుర్తించలేక పోతారు. పైగా మూర్ఖులుగా భావించబడే ప్రజలు మాత్రం తమ భక్తిదృష్టితో, పావనమైన మనస్సుతో సహాయం పొందుతూ వారిని గుర్తించి విశ్వసించుతారు. అప్పుడు దేవదూతలు మరియు షైతాన్ మధ్య పోరాటం మొదలవుతుంది. ఆ సమయంలో అనర్హులుగా భావించబడేవారు, అర్హులుగా ప్రచారం చేసుకుంటూ మానవ జాతిని బానిసలుగా చేసుకొని తమ ఆధీనంలో ఉంచుకున్న వారి ఒక్కొక్క విధానాన్ని గ్రద్ధ చచ్చిన జంతువును బండరాతిపై కుల్లబొడిచినట్లుగా వారిని కూడ త్రొక్కి పడెస్తారు. అప్పుడు అర్హులమని భావించుకునే వారి అర్హతలు స్వయముగా బయటికి కనిపిస్తాయి. సంవత్సరాలుగా అణగారిన ప్రజానీకానికి ఒక్కసారిగా ఉవ్వేత్తున ఎదుగే అవకాశం లభిస్తుంది. మానవ జాతి కూడ స్వేచతో శ్వాస తీసుకుంటుంది. ఈ ఆంశాన్నే ఈ సూక్తిలో విడమర్చి చెప్పడమైనది. అదే విధముగా అలాంటి వారి చేతికే దేవుని అనుగ్రహాలు చిక్కుతాయని తెల్పడమైనది. ప్రజలను బానిసలుగా చేసుకున్న వారు ఎన్నడు కూడ ప్రజలను తమకు సమానంగా భావించుకునేవారు కాదు. వారు మానవ జాతికి ఎన్నడు కూడ స్వతంత్ర్యముగా తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశాన్ని కల్పించలేదు. స్వతంత్ర్యముగా నడుచుకునే హక్కును ఇవ్వలేదు. సమయాను కూలంగా అవతరించిన ఇలాంటి ప్రవక్తలు గాకుండా మరెవరు ఈ ప్రపంచానికి స్వాతంత్ర్యాన్ని కల్పించారు?. మానవ జాతి ప్రగతి కొరక ఏ మార్గం తెరుచుకొని యున్నది?. ఈ ఆధారంలోనే ప్రవక్తుత్వ ఆవశ్యకత మరియు కర్తవ్యం నిరూపించబడుతుంది. ఇది ఎంత గొప్ప నిదర్శనమనగా, దూర దృష్టి ఉన్నటు వంటి ప్రతి వ్యక్తికూడ ఈ నిదర్శనాన్ని చూసి ప్రవక్తలు రాకుండా ప్రపంచం ఎన్నడు కూడ తన హక్కులను నిల్పుకోలేక పోయిందని నిర్మొహమాటంగానే చెప్పకుండా ఉండలేరు. ఈ అనుగ్రహం ప్రపంచానికి పదే పదే లభించనిచో మానవ అడుగులు ప్రగతి పథం వైపు నడవలేవు.

అఫ బినిఅమతిల్లాహి యజ్హదూన్ లో ప్రాపంచిక ప్రజలను హెచ్చరించడమైనది. మీకు స్వతంత్ర కల్పించడం కోసమే ఈ ప్రవక్త వచ్చాడు. కానీ మీరు ఈ అనుగ్రహాన్ని లెక్కించడం లేదు. పైగా మీ హక్కులను అన్యాయముగా హరించి వేస్తున్న ఆ దుష్టులతోనే కలిసి పని చేస్తున్నారు మీకు సిగ్గులేదా? అని హెచ్చరిస్తుంది.

**ఈ సంచికలోని అంశాలు:**


1⇔ జుమా ప్రసంగం 17 జూన్ 2022 . 2వ పేజిలో..
2 ⇔ హుజూర్ అన్వర్ గారి పర్యటనల నివేదిక .....8వ పేజిలో
3 ⇔ ప్రశ్నలకు హుజూర్ అన్వర్ గారి జవాబులు. .....11వ పేజిలో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగంలో యమామ యుద్ధం వలన ధర్మభ్రష్టులు, దాంభికులు నాశనమైనట్లుగా నేను తెలిపాను. అదే విధముగా ముసైల్మా కజ్జాబ్ మరియు అతనికి సహకరించేవారి కథనాలు కూడ గత జుమా ప్రసంగంలోనే ముగిసిపోయాయి.

నేను ముందుగా తెల్పినట్లుగా చాలా యుద్ధాలు జరిగాయి. చాలా రోజులుగా చేసిన యుద్ధంను గూర్చిన ప్రస్తావన కూడ అయిపోయింది. మిగిలిన యుద్ధాలలో రెండు లేదా మూడింటిలో ఉమ్మాన్‌లో తిరుగుబాటు దారులకు వ్యతిరేకముగా చేసిన యుద్ధంలో హ్రజత్ హుజైఫా రజి మరియు అర్‌ఫజా రజిల ప్రస్తానం గలదు.

హ్రజత్ ఇక్రమా ఈ ఓటమిని గూర్చి హ్రజత్ అబూబకర్ రజికు సమాచారం అందించారు. అందుకు ముందుగా తెల్పినట్లుగా హ్రజత్ అబూబకర్ రజి వారిని హెచ్చరిస్తూ ఒక లేఖ వ్రాసారు: ఈ పరాజయపు మచ్చతో మదీనాకు రావద్దు. ప్రజలలో పిరికితనం జనించవచ్చును. కావున నీవు ఉమ్మాన్ వైపు బయలు దేరుము అని ఆదేశించారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 17 జూన్ 2022, (17 ఎహ్‌సాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ . اَلرَّحْمٰنِ الرَّحِيمِ . مٰلِكِ يَوْمِ الدِّينِ .
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ .
صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ .

గత జుమా ప్రసంగంలో యమామ యుద్ధం వలన ధర్మభ్రష్టులు, దాంభికులు నాశనమైనట్లుగా నేను తెలిపాను. అదే విధముగా ముసైల్మా కజ్జాబ్ మరియు అతనికి సహకరించేవారి కథనాలు కూడ గత జుమా ప్రసంగంలోనే ముగిసిపోయాయి.

హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో ఆయుధాలు చేతపట్టిన ధర్మభ్రష్టుల ప్రస్తావన కొనసాగుచున్నది.

నేను ముందుగా తెల్పినట్లుగా చాలా యుద్ధాలు జరిగాయి. చాలా రోజులుగా చేసిన యుద్ధంను గూర్చిన ప్రస్తావన కూడ అయిపోయింది. మిగిలిన యుద్ధాలలో రెండు లేదా మూడింటిలో ఉమ్మాన్‌లో తిరుగుబాటు దారులకు వ్యతిరేకముగా చేసిన యుద్ధంలో హ్రజత్ హుజైఫా రజి మరియు అర్‌ఫజా రజిల ప్రస్తానం గలదు. ఉమ్మాన్ బెహ్‌రైన్ సమీపంలోని యమన్ దేశానికి చెందిన ఒక నగరం.నీ నగరం ఖలీజే ఫారిస్ మరియు అరేబీయ సముద్రపు మధ్యలో ఉన్నది. ఆ నగరంలో నేటి యు.ఏ.ఈ దేశాల తూర్పు ప్రాంతాలు కూడ అంతర్భాగముగానే యుండేవి. ఈ నగరంలో అజుద్ మరియు ఇతర తెగలకు చెందిన విగ్రహారాధకులు నివాసం ఉండేవారు. పైగా వీరు నక్షత్రాలను పూజించేవారు. ముస్‌ఖిత్, సుహార మరియు దబా అనేవి సముద్రపు తీరాన ఉన్నటువంటి నగరాలు. ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఉమ్మాన్ ఈరానీయుల రాజ్యంలో అంతర్భాముగా ఉండేది. కావున ఈరానీయుల ప్రతినిధిగా జైఫర్ అనే వ్యక్తిని ఈ ప్రాంతాలకు పర్యవేక్షకుడిగా నియమించారు. ఈ ప్రాంతంలో నక్షత్రాలను ఆరాధించు ధర్మము విస్తరించింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 8వ సంవత్సరంలో హ్రజత్ అబూ జైద్ అన్సారీ రజిను ఇస్లాం యొక్క ప్రచారం కొరకు మరియు హ్రజత్ అమ్మార్ బిన్ ఆస్ రజిను ఈ ప్రాంతపు ఇద్దరు నాయకులైన జైఫర్ బిన్ జుల్‌నుది మరియు అబ్బాద్ బిన్ జుల్‌నుదిల పేరున లేఖ వ్రాసి పంపారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి లేఖలోని ఆంశం ఈ విధముగా గలదు: బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం. ఈ లేఖ అల్లాహ్ దాసుడు మరియు అతని సందేశహరుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు నుండి జైఫర్ మరియు అబ్బాద్‌పిస్రాన్ జులుందికి వ్రాయునది. మార్గదర్శంను అనుసరించువారికి శాంతికల్గుగాకా!, మీరు ఇస్లాంను స్వీకరించండి అని నేను ఆహ్వానిస్తున్నాను. మీరు ఇస్లాంను స్వీకరించినచో సురక్షితముగా ఉండగలరు. నేను అల్లాహ్ ప్రవక్తను, ప్రపంచమంతటికి పంపబడ్డాను. తద్వారా సజీవంగా ఉన్న ప్రతి ఒక్కరిని భయపెట్టుదును. అవిశ్వాసులకు సత్యనిదర్శం చూపించెదను. ఒకవేళ మీరు ఇస్లాంను స్వీకరించినచో నేను మిమ్ములను ఆ ప్రాంత నాయకులుగానే కొనసాగింపజేయుదును. ఒకవేళ మీరు ఇస్లాంను తిరస్కరించినచో మీ రాజ్యం మీ నుండి తీసుకోబడుతుంది. (సీరత్ హ్రజత్ ఉమర్ బిన్ ఆన్ రజి పుట 49, రచయిత డాక్టర్ హసన్ ఇబ్రాహీం హసన్ , ఉర్దూ అనువాదం. షేక్ ముహమ్మద్ అహ్మద్ పానిపత్)(ఫతూల్ బల్దాన్ పుట 103-104, మోఅస్ససతుల్ ముఆరుఫతు బెహ్‌రూత్ 1987)(ప్రాంగ్ సీరత్ పుట 209, జవార్ అకాడమి పబ్లీకేషన్స్ కరాచి 2003)(అట్లస్ సీరత్ నబ్వీ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 68, మక్తబ దారుల్ ఇస్లాం అర్రియాజ్ హిజ్రి 1424)

మరికొన్ని కథనాల ప్రకారం చాలా రోజుల చర్చలు జరిగిన తరువాత ఆ ఇద్దరు సోదరులు ఇస్లాంను స్వీకరించారు. మరొక కథనం ప్రకారం ఉమ్మన్ నాయకుడైన జైఫర్ ఆ లేఖకు సమాధానంగా ఇస్లాంను స్వీకరించుటకు నాకు ఎలాంటి అభ్యతరం లేదు, కాని నేను ఇక్కడి నుండి జకాత్‌ను జమా చేసి మదీనాకు పంపినచో నా జాతిప్రజలు నాపై తిరుగుబాటు చేస్తారనే భయం ఒక్కటే ఉన్నది అని ఇచ్చినట్లు గలదు. అందుకు హ్రజత్ అమర్ బిన్ ఆస్ రజి వారితో ఈ ప్రాంతంలో సేకరించిన జకాత్ ధనమును ఈ ప్రాంత పేదప్రజలపైనే ఖర్చు చేద్దాం అని సలహా ఇచ్చారు. అప్పుడు వారు ఇస్లాంను స్వీకరించారు. హ్రజత్ అమ్మార్ రజి ఆ ప్రాంతంలో రెండు సంవత్సరాల వరకు నివాసం ఉన్నారు. ఆ మధ్య కాలంలో ప్రజలకు ఇస్లాంను గూర్చిన ప్రచారం చేస్తూనే ఉన్నారు. వారు రజి విజయంతముగా చేపట్టిన ప్రచార కార్యక్రమాల వలన ఆ ప్రాంతానికి చెందిన అనేక మంది ప్రజలు ఇస్లాంను స్వీకరించారు. ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణం తరువాత అరబ్ దేశపు నలువైపుల నుండి తిరుగుబాటు, ధర్మభ్రష్టత్వములు పెరిగిపోతున్న సమయంలో హ్రజత్ అబూబకర్ రజి హ్రజత్ అమర్ బిన్ ఆస్ రజిను ఉమ్మాన్ నుండి మదీనాకు పిలిపించారు. మరోవైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మృతి చెందిన తరువాత లఖీత్ బిన్ మాలిక్ అజ్‌ది తల ఎత్తాడు. ఇతనికి జూతాజ్ అనే భిరుదు గలదు. మూర్ఖత్వపు కాలంలో ఉమ్మాన్ నాయకుడైన జులుందికి సమస్థాయిగలవాడిగా భావించబడేవాడు. ఉమ్మాన్ పాలకులను జులుంది అనే పేరుతో పిలుచుకునేవారు. మొత్తానికి లఖీత్ బిన్ మాలిక్ ప్రవక్తుత్వ ప్రకటన చేశాడు. ఉమ్మాన్‌కు చెందిన మూర్ఖులు అతనిని అనుసరించ సాగారు. అలా అతడు ఉమ్మాన్‌పై ఆధిపత్యాన్ని చేజిక్కుంచుకున్నాడు. చివరికి జైఫర్ మరియు అతని సోదరుడికి కొండ, కోనలలో దాచుకోవలసి వచ్చింది. అక్కడ పరిస్థితులన్నింటిని గూర్చి వివరిస్తూ జైఫర్ హ్రజత్ అబూబకర్ రజికు తెలియజేస్తూ సహాయాన్ని ఆర్జించారు. హ్రజత్ అబూబకర్ రజి వారి వద్దకు ఇద్దరు అమీర్‌లను పంపించారు. ఒకరు హుజైఫా బిన్ ముహిసన్ ఘల్ఫాని హుమైరిని ఉమ్మాన్ వైపు పంపించారు. మరొకరు అర్ఫజా బిన్‌హర్‌సమాబారిఖీ అజ్‌ది రజిను మహ్‌రహ్ వైపు పంపించారు. ఆపై మీరు ఇరువురు త్వరగా బయలుదేరి ఉమ్మాన్ ప్రాంతం నుండి యుద్ధాన్ని ప్రారంభించండి అని అదేశించారు. యమన్‌లో మహ్‌రహ్ అనే ఒక తెగ ఉంటుంది. కావున మరొక అదేశమేమనగా ఒకవేళ ఉమ్మాన్‌లో యుద్ధం జరిగినచో హుజైఫా రజి నాయకత్వం వహించును. ఒకవేళ మహ్‌రహ్‌లో యుద్ధం జరిగినచో హుజైఫా రజి సైన్యాధ్యాక్షుడిగా బాధ్యతలు చేపట్టును.

హజ్రత్ హుజైఫా రజి మరియు హజ్రత్ అర్ఫజాలను గూర్చిన వివరాలు ఇలా గలవు. తిబ్రి గ్రంథములో హజ్రత్ హుజైఫా రజి పేరు హుజైఫా బిన్ ముహిసన్ ఘల్ఫానీ రజిగా పేర్కొనడం జరిగింది. కాని సహాబాల జీవిత చరిత్రలను పొందుపర్చిన గ్రంథాలలో మాత్రం హుజైఫా ఖల్అని రజి అని పేర్కొనడం జరిగింది. వీరు హజ్రత్ అబూబకర్ రజి మరణం వరకు ఉమ్మాన్‌కు పర్యవేక్షుడిగా ఉన్నారు.

సహాబాల జీవిత చరిత్రలను పొందుపర్చిన గ్రంథాలలో హజ్రత్ అర్ఫజా రజి పూర్తి పేరు అర్ఫజా బిన్ ఖుజైమా రజి అని పేర్కొనబడింది. అల్లామా ఇబ్నే అసీర్ రజి దృష్టిలో వారి తండ్రి పేరు హర్సమా అని గలదు. వీరు యుద్ధంలో శత్రువులను ఓడించుటకు వ్యూహాలు రచించుటలో నేర్పు గలవారు.

హజ్రత్ అబూబకర్ రజి వీరి ఇరువురికి సహాయం అందించుటకు హజ్రత్ ఇక్రమా బిన్ అబూజహల్ ను పంపించారు. ఇంతకు ముందు యమామ యుద్ధంను గూర్చి వివరించినప్పుడు ముసైల్మా కజ్జాబ్ ప్రస్తావనలో తెల్పినవిషయమేమనగా, హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఇక్రమాను ధర్మభ్రష్టత్వం మరియు తిరుగుబాటు దారులను అణిచివేయడం కోసం యమామకు పంపించారు. ఆ తరువాత షురహబీల్ బిన్ హస్నాను వారికి సహాయం చేయడం కోసం వెనకాలే పంపించారు. ఇక్రమాను పంపుచున్న తరుణంలో షురహబీల్ వచ్చేంత వరకు యుద్ధంను ప్రారంభించకూడదు. అని ఇక్రమాను ఆదేశించమైనది. కాని ఇక్రమా రజి ఎదురు చూడకుండానే దాడి చేశారు. ఫలితముగా ఓటమిని చవి చూశారు. అందువలన హజ్రత్ అబూబకర్ రజి కోపగించుకున్నారు. ఆపై వారిని అక్కడి నుండి ఉమ్మాన్ కు వెళ్ళమని ఆదేశించారు. హజ్రత్ అబూబకర్ రజి ఆదేశం మేరకు ఇక్రమా తన సైన్యాన్ని తీసుకొని ఉమ్మాన్ వైపు అరుఫజా రజి మరియు హుజైఫా రజిల వెనుకాలే బయలుదేరినారు. వారు ఇరువురు ఉమ్మాన్ చేరుకోవడానికి ముందే ఇక్రమా ఉమ్మాన్‌కు సమీపంలో ఉన్నటు వంటి రిజామ్‌లో వారి ఇరువురిని కలుసుకున్నారు. వారు జైఫర మరియు అతని సోదరుడు అబ్బాద్‌ల వద్దకు తమ సందేశాన్ని పంపించారు. చరిత్రకు చెందిన కొన్ని గ్రంథాలలో అనగా కామిల్ బిన్ అసీర్‌లో అబ్బాద్ పేరు ఇయాజ్ అని పేర్కొనబడింది. రిజామ్ ఉమ్మాన్‌లో ఉన్నటు వంటి ఒక పర్వత శ్రేణి ప్రాంతం పేరు.

మొత్తానికి ముసల్మాను సైన్యాధిపతుల సందేశం లభించడంతో జైఫర మరియు అబ్బాద్‌లు తమతమ రహస్య స్థావరాల నుండి బయటికి వచ్చారు. ఆ ధర్మభ్రష్టుడు ప్రవక్తృత్వ ప్రకటన చేసిన తరువాత నెమ్మది నెమ్మదిగా తన సైనిక బలగాన్ని పెంచుకున్నాడు. ఫలితముగా అతని సైనిక బలం చాలా ఎక్కువగా ఉన్నది. మొత్తానికి వీరు తమ రహస్య స్థావరాల నుండి బయటికి వచ్చారు. ఆపై వారందరు కలిసి సుహార్ ప్రాంతంలో గుడారాలు వేశారు. ఆ తరువాత హుజైఫా రజి, అరుఫజా రజి మరియు ఇక్రమా రజిలను తమ వద్దకు రమ్మని కబురు పంపారు. సుహార్ కూడ ఉమ్మాన్‌లోని పర్వత ప్రాంతం పేరు. ఈ ప్రాంతంను గూర్చి ఈ విధముగా కూడ చెప్పుకోవడం జరుగుతుంది. అనగా ఉమ్మాన్‌లోని ఒక వీధిలో రజబ్ మాసంలో మొదటి 5 రాత్రులు సంత కొనసాగుతుంది. కావున ముసల్మానుల సైన్యం సుహార్‌లో ఏకమైన చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తిరుగుబాటు దారులను, ధర్మభ్రష్టులను అందరిని నాశనం చేశారు.

అటువైపు లఖీత్ బిన్ మాలిక్ కు ఇస్లామీయ సైన్యం చేరుకుంటున్న సమాచారం అందింది. అతడు తన సైన్యాన్ని తీసుకొని యుద్ధానికి బయలు దేరి దబా ప్రాంతంలో సైన్యాన్ని క్రమబద్ధీరించాడు. యద్ధంలో బలం చేకూరడం కోసం అతడు మహిళలను, పిల్లలను, సిరి సంపదలను సైన్యం వెనకాల ఉంచాడు. దబా కూడ ఆ ప్రాంతానికి చెందిన ఒక నగరం. అక్కడ కూడ వ్యాపార మార్కెట్ గలదు. ముసల్మాను నాయకులు లఖీత్‌కు తోడుగా ఉన్నటు వంటి నాయకులకు లేఖలు వ్రాసారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం వారు బనూ జుదీద్ తెగకు చెందిన నాయకుని నుండి ప్రారంభించారు. అందుకు సమాధానములను వారు కూడ ముసల్మాను నాయకులు వ్రాసారు. ఈ ఉత్తర ప్రత్యుత్తరాల వలన లఖీత్ కు తోడుగా ఉన్నటువంటి నాయకులు అతని నుండి వేరైనారు. (ఉసదుల్ ఘాబా, సంపుటి 4, పుట 21-22, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2008)(అల్ ముఫస్సిల్ ఫి త్తారీఖిల్ అరబ్ ఖబలల్ ఇస్లాం, అల్ ఫసలు స్సాదిస్ వలా అర్బఉన్ : అన్సాబుల్ ఖబాయిల్ సంపుటి 4, పుట 329, మక్తబల్ జరీర్ 2006)(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 291-292, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)( సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారం, సేలాబి పుట 338 అల్ ఫుర్ఖాన్ ట్రస్ట్ ఖాన్ ఘడ్)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 5, పుట 270, పుట 31, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ ) ( ప్రాంగ్ సీరత్ పుట 170, జవార్ అకాదమి కరాచి)

ఆ తరువాత వారు ముసల్మాను సైన్యంతో కలిసిపోయారు. ఆ ప్రాంతంలోనే అనగా దబా ప్రాంతంలోనే లఖీత్ సైన్యంతో భీకరమైన యుద్ధం జరిగింది. ప్రారంభంలో లఖీత్ ఆధిపత్యంను ప్రదర్శించినప్పుడు ముస్లిం సైన్యం ఓటమిని చవిచూడబోతున్నట్లుగా అనిపించింది. కాని అల్లాహ్ తాలా తన దయానుగ్రహాలతో ఉపకారం చేస్తూ ఆ ప్రమాధకర పరిస్థితిలో సహాయం చేశాడు. బెహ్రైన్‌కు చెందిన అనేక తెగలవారి నుండి మరియు బనూ అబ్దుఖైస్ తెగల నుండి చాలా పెద్ద ఎత్తున సైన్యం చేరుకున్నది. తద్వారా ముసల్మానుల బలం పెరిగింది. సామర్థ్యం పెరిగింది. వారు ముందుకు దూసుకవచ్చి లఖీత్ సైన్యంపై భీకరమైన దాడి చేశారు. అందువలన లఖీత్ సైన్యం పట్టునిలుపుకోలేక పోయింది. కావున వారు పారిపోయారు. ముసల్మానులు వారిని వెంబడించారు. 10వేల మంది శత్రుసైనికుల ప్రాణాలు పోయాయు. పిల్లలు, మహిళలను ఖైది చేశారు. ధనము మరియు సిరి సంపదలను ఆధీపర్చుకున్నారు. అందులో 5వ భాగం అర్ఫజా రజితో పాటు హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి పంపారు. ఇలా ఉమ్మాన్‌లో కూడ ఆ విపత్తు నామరూపాలు లేకుండా పోయింది. ముసల్మానుల ప్రభుత్వం పటిష్టమైన పునాదులపై స్థిరపడింది. యుద్ధం తరువాత హుజైఫారజి ఉమ్మాన్‌లోనే ఉండిపోయారు. అక్కడి పరిస్థితులను చక్కదిద్దడం, శాంతి సామరస్యతలను స్థాపించడం వంటి ప్రధాన కార్యక్రమాలలో నిమగ్నమై పోయారు. పైన తెల్పినట్లుగా అర్ఫజా రజి యుద్ధ భాగాన్ని తీసుకొని మదీనా బయలుదేరినారు. హజ్రత్ ఇక్రమా తన సైన్యాన్ని తీసుకొని మహ్‌రహ్ లోని తిరుగుబాటును అణివేచివేయుటకు బయలుదేరినారు. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం, వ్యవహారశైలి, డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి అనువాదం పుట 338-339, మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్ పాకిస్తాన్)(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం షేఖ్ అహ్మద్ పానిపత్ పుట 244-245)

హజ్రత్ ఇక్రమా రజి ధర్మభ్రష్టులకు వ్యతిరేకముగా చేసిన యుద్ధాల ప్రస్తావనలో హజ్రత్ అబూబకర్ రజి ఒక పతాకంను హజ్రత్ ఇక్రమా రజికు అప్పగించుతూ వారిని ముసైల్మాతో యుద్ధం చేయమని ఆదేశించినట్లు తెలుపబడింది. (తిబ్రి తారీఖ్, సంపుటి 2, పుట 257, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్)

హజ్రత్ అబూబకర్ రజి ఇక్రమా రజిను ముసైల్మా కజ్జాబ్‌తో యుద్ధం చేయడానికి యమామ కొరకు పంపారు. ఆ తరువాత వారికి సహాయంను అందించడం కోసం హజ్రత్ షురహ్‌బీల్ బిన్ హస్నా రజిను యమామకు పంపించారు. హజ్రత్ అబూబకర్ రజిగారు వారి ఇరువురి కోసం యమామ దేశాన్ని కేటాయించారు. ఈ క్రమంలో ఇక్రమా రజితోషురహ్‌బీల్ రజి చేరుకోవడానికి ముందు నీవు యుద్ధాన్ని ప్రకటించకూడదని తెలిపారు. కాని ముందుగా తెల్పినట్లుగా ఇక్రమా తొందరపాటుతో షురహ్‌బీల్ రజి చేరుకోవడానికి ముందే యుద్ధాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో ముసైల్మా ముస్లిం సైన్యాన్ని వెనుకకు నేట్టాడు. ఓటమిని చూసి వెనుదిరిగింది. హజ్రత్ షురహ్‌బీల్ బిన్ హస్నా రజికు ఈ విషయం తెలియగానే వారు మధ్యలో ఉండిపోయారు. హజ్రత్ అబూబకర్ రజి షురహ్‌బీల్ రజికు నా రెండవ ఆదేశం వచ్చువరకు నీవు యమామకు సమీపంలోని ప్రాంతంలోనే ఉండుము అని లేఖ వ్రాసారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 291, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఇక్రమా రజి కు ఇలా లేఖ వ్రాసారు: ఇకపై నేను నీ ముఖాన్ని చూడను. నీ ఏ కారణాన్ని కూడ నేను వినను. ఒకవేళ నీవు ఏదైన ఘనకార్యమును చేసినచో అప్పుడు చూద్దాం. ఏదైనా అసాధారణమైన పనిని చేసి చూపుము. అప్పుడు ఆలోచిద్దాం. అప్పుడు నా వద్దకు రా. ఈ విషయంతో ఇంతకు ముందు కూడ ప్రస్తావించడం జరిగింది. మరల వారు ఇలా ఆదేశించారు. నీవు ముందుగా ఉమ్మాన్‌కు వెళ్ళుము. ఉమ్మాన్‌లో తిరుగుబాటు దారులతో యుద్ధం చేయుము. ఈ క్రమంలో హుజైఫా రజి మరియు అర్ఫజా రజిలకు సహాయంను అందించుము.

మొత్తానికి ముందుగా తెల్పినట్లుగా ఉమ్మాన్‌కూడ ఖలీజ్ ఫారిస్ యొక్క

అంతర్భాగమే. అందులో నేటి యుఏఈకి చెందిన తూర్పు దేశాలు కూడ ఉండేవి. ఈ ప్రాంతంలో జోతిష్యాలను చెబుతూ విగ్రహారాధన చేయునట్టి తెగలు ఉన్నాయి. ముస్కాత్, సుహార్ మరియు దిబా వంటి నగరాలు ఇక్కడి సముద్రపు అంచులో గలవు. వారు రజి మరల ఈ ఆదేశాన్ని కూడ ఇచ్చారు. మీలో ప్రతి ఒక్కరు మీ గుర్రపు సైనికులకు నాయకులుగా వ్యవహరించెదరు. ఒకవేళ మీరు హుజైఫా రజి ఆధ్వర్యంలో పని చేస్తున్నచో మీరందరు అమీర్‌లుగా ఉంటారు. అక్కడ యుద్ధం ముగిసిన తరువాత మీరు మహ్‌రహ్‌కు బయలు దేరండి. అక్కడి నుండి యమన్‌కు వెళ్ళండి. యమన్ మరియు హజర్ మౌత్‌లో జరుగుచున్న యుద్ధాలలో  ముహాజిర్ బిన్ ఉమయ్యకు మీరు సహాయాన్ని అందించండి. ఉమయ్య మరియు యమన్ మధ్యలో ధర్మభ్రష్టతతో పాటు తిరుగుబాటు చేస్తున్న ప్రజలను అణిచి వేయండి.  యుద్ధంలో మీరు ప్రదర్శిస్తున్న ప్రత్యేక వీరగాధలను గూర్చి నాకు సమాచారం అందించండి.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 291, ప్రచురణ  దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)(అట్లస్ సీరత్ నబ్వీ సల్లల్లాహు అలైహి వసల్లం పుట 68, మక్తబ దారుల్ ఇస్లాం అర్రియాజ్ హిజ్రి 1424)

హజ్రత్ అబూబకర్ రజి ఈ విధమైన ఆదేశాలను జారి చేశారు. మొత్తానికి ఇక్రమా రజి బయలు దేరడానికి ముందే హజ్రత్ అబూబకర్ రజి గారి మార్గదర్శకాలను అనుసరించి హుజైఫా బిన్ ముహ్‌సన్ ఘలఫాని రజి మరియు అర్‌ఫజా బారాఖి రజి మహ్‌రహ్‌లోని ధర్మభ్రష్టులతో యుద్ధం చేయడానికి బయలు దేరినారు. హజ్రత్ అబూబకర్ రజి ఆదేశానుసారం ఇక్రమా రజి తన సైన్యాన్ని తీసుకొని అర్‌ఫజా రజి మరియు హుజైఫా రజిల వెనకాలే బయలు దేరారు.  అంతేగాకా వారు ఇరువురు ఉమ్మాన్ చేరుకోవడానికి ముందే వారిని ఇక్రమా రజి కలుసుకున్నారు. అంతకు ముందే హజ్రత్ అబూబకర్ రజి వారి ఇరువురికి ఉమ్మాన్ యుద్ధం ముగియగానే ఇక్రమా సలహా మేరకు నడుచుకోండి అని ఆదేశాలిచ్చారు. అనగా ఇక్రమా తనతో పాటు మిమ్ములను రమ్మనవచ్చును లేదా ఉమ్మాన్‌లోనే ఉండిపొమ్మని చెప్పవచ్చును. మొత్తానికి నేను ముందు  చెప్పినట్లుగా ఈ ముగ్గురు అమీర్‌లు ఉమ్మాన్‌కు సమీపంలోని ఒక ప్రాంతమైన రిజామ్‌లో కలుసుకున్నారు. వారు జైఫార్ మరియు అబ్బాద్‌ల వద్దకు తమ రాయబారులను పంపించారు. రెండవ వైపు లఖీత్‌కు వీరి సైన్యం వచ్చిన విషయం తెలియగానే అతడు తమ మిత్ర పక్షాలను ఏకం చేసి దబా ప్రాంతానికి చేరుకొని బస చేశాడు. జైఫర్ మరియు అబ్బాద్‌లు కూడ తమ తమ రహస్య స్థావరాల నుండి బయటికి వచ్చి సుహార్ ప్రాంతంలో బస చేశారు. ఆపై హుజైఫారజి, అర్‌ఫజా రజి, ఇక్రమా రజిలకు మీరందరు మా వద్దకు రమ్మని కబురు పంపారు. కావున ముందుగా తెల్పినట్లుగా వారందరు కలిసి వారి ఇరువురి వద్దకు వెళ్ళారు. ఆపై తమ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలకు చెందిన ధర్మభ్రష్టులను నామరూపాలు లేకుండా చేశారు. చివరికి వారి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాల వారందరు ముసల్మానులతో సంధి కుదుర్చుకున్నారు.  అమీరులందరు లఖీత్‌కు తోడుగా ఉన్నటు వంటి నాయకులందరికి లేఖలు వ్రాసారు. బనూ జుదైద తెగకు చెందిన నాయకుని నుండి లేఖల పరంపరను ప్రారంభించారు. అందుకు ఆ నాయకులు కూడ ముసల్మానులకు సమాధానాలను వ్రాసారు. ముందుగా తెల్పినట్లుగా ఆ లేఖల వలన ఆయా నాయకులు లఖీత్‌తో విడిపోయారు. ఆ తరువాత లఖీత్‌కు మరియు ముసల్మానులకు భీకర యుద్ధం జరిగింది. వివరాలు ముందుగానే తెలపడం జరిగింది. ఈ యుద్ధం తరువాత ఇక్రమా రజి మరియు హుజైఫా రజి లు హుజైఫా రజిను ఉమామాలోనే ఉంటూ, అక్కడి వ్యవహారాలను చక్కదిద్దాలని, ప్రజలకు శాంతి సామరస్యతలను కల్పించాలనే ఏకాభిప్రాయానికి వచ్చారు. హజ్రత్ ఇక్రమా రజి ముసల్మానుల పెద్ద సైన్యాన్ని తీసుకొని ఇతర అన్యారాధులను అణిచివేయడానికి ముందుకు వెళ్ళారు. వారు మహ్‌రహ్ ప్రాంతానికి చేరుకొని తమ యుద్ధ ఘట్టాలను ప్రారంభించారు. (తారీఖే తిబ్రి సంపుటి 2, పుట 292, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012).

హజ్రత్ ఇక్రమా రజి మహ్‌రహ్ తెగవైపు బయలుదేరు అంశంను గూర్చి ఈ విధముగ పేర్కొనడం జరిగింది.  ఉమ్మాన్‌కు చెందిన ధర్మభ్రష్టులను అణిచివేసిన తరువాత ఇక్రమా రజి తమ సైన్యాన్ని తీసుకొని నజద్ ప్రాంతానికి చెందిన మహ్‌రహ్ తెగవైపు బయలు దేరినారు. మరల ఇలా లిఖించబడింది. వారు ఉమ్మాన్ మరియు ఉమ్మాన్‌కు చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ప్రజలను ఈ యుద్ధంలో తమకు సహకరించమని కోరారు. అలా వారు వెళుతూ మహ్‌రహ్ తెగ ప్రాంతానికి చేరారు. వారికి తోడుగా అనేక తెగలకు చెందిన ప్రజలు ఉన్నారు. ఇక్రమా రజి మహ్‌రహ్ చేరుకొని మహ్‌రహ్ మరియు వారి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి తెగలవారితో యుద్ధం చేశారు. ముసల్మానులను ఎదురించుటకు మహ్‌రహ్ తెగవారు రెండు వర్గాలుగా విడిపోయారు. ఒక వర్గం షిక్‌రియ్యత్ అనే వ్యక్తి నాయకత్వంలో జైరూత్ ప్రాంతంలో సైన్యాన్ని క్రమబద్ధీకరించుకున్నాడు. రెండవ వర్గంబనూ మహారిబ్‌కు చెందిన ఒక వ్యక్తి ముసబ్బహ్ నాయకత్వంలో నజద్‌లో ఉన్నారు. వాస్తవానికి చూసినచో మహ్‌రహ్‌కు చెందిన సైన్యం అంత వారి నాయకుడి ఆధ్వర్యంలోనే ఉన్నది. కాని షిఖ్‌రియ్యత్ మరియు అతని సైన్యం మాత్రమే వేరుగా ఉన్నది. ఈ ఇరువురు నాయకులు పరస్పరం శత్రువులుగా ఉన్నారు. ఇరువురు పరస్పరం పోరాడుకునేవారు. ఇరువురి సైనికులలో ప్రతి ఒక్కరు కూడ తమ నాయకుడికే విజయం చేకూరాలని కోరుకునేవారు. ఈ ఆంశం ద్వారనే అల్లాహ్ తాలా ముసల్మానులకు సహాయంను అందించాడు. వారి శత్రువులపై వారికి పటిష్టతను చేకూర్చినాడు. శత్రువులను బలహీనులుగా చేశాడు. షిఖిరియ్యత్ వెంట కొద్దిపాటి సైన్యాన్ని చూసిన ఇక్రమా ముందుగా అతనికి ఇస్లాంను మరలస్వీకరించమని సందేశాన్ని పంపారు. ఇతడు గతంలో ముసల్మానుడే. అందుకు నీవు మరల ఇస్లాంను స్వీకరించుము. ముసల్మానులతో యుద్ధం చేయకుము అని నచ్చజెప్పారు. కావున మొదటి సందేశం కారణంగానే షిఖిరియ్యత్ ఇస్లాం సందేశాన్ని స్వీకరించారు. అలా అల్లాహ్ తాలా ముసబ్బిహ్‌ను బలహీన పరిచాడు. ఆ తరువాత ఇక్రమా ముసబ్బిహ్‌కు కూడ సందేశాన్ని పంపారు. అతనికి కూడ ఇస్లాంను స్వీకరించమని, అవిశ్వాస మార్గాలను  వదిలి వేయమని సందేశాన్ని పంపారు. కాని అతనికి తోడుగా ఉన్నటు వంటి సైనికులలో ఎక్కువ మంది అతనిని మోసం చేశారు. షిఖ్‌రియ్యత్ ఇస్లాంను స్వీకరించి కారణంగా ముసబ్బిహ్ మరియు షిఖిరయ్యత్‌ల మధ్య దూరం ఇంకా ఎక్కువగా పెరిగింది. మొత్తానికి ఇక్రమా అతనివైపు యుద్ధానికి బయలుదేరినాడు షిఖిరియ్యత్ కూడ వారి రజికి తోడుగా ఉన్నారు. ఇరువురు కలిసి నజద్ ప్రాంతంలో ముసబ్బహ్‌తో యుద్ధం చేశారు. దబాలో చేసిన యుద్ధం కంటే భీకరమైన యుద్ధం జరిగింది. అల్లాహ్ తాలా ధర్మభ్రష్టులు మరియు తిరుగుబాటు దారులకు ఓటమిని ప్రసాదించాడు. వారి నాయకుడు చనిపోయాడు.  పారిపోతున్నవారిని ముసల్మానులు వెంబడించారు.  వారిలో ఎదురుతిరిగిన అనేకులను హతమార్చినారు. మిగిలిన అనేక మందిని ఖైదీ చేశారు. యుద్ధ సంపదలో 2వేల అరుదైన ఒంటెలు కూడ ముసల్మానులకు చిక్కాయి. హజ్రత్ ఇక్రమా రజి యుద్ధ సంపదను 5 భాగాలలో పంచినారు. ఇక్రమా రజి షిఖ్‌రియ్యత్ చేత  5వ భాగపు యుద్ధ సంపదను హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి పంపించారు. మిగిలిన నాలుగు భాగాలను వారు ముసల్మానులలో పంచిపెట్టారు. ఈ విధముగా ఇక్రమా సైన్యం సైన్యం పరంగా, సిరి సంపదల పరంగా, ఆయుధాల పరంగా చాలా బలంగా తయారైనది. హజ్రత్ ఇక్రమా రజి కొన్ని రోజులు అక్కడే ఉండి ప్రజలందరిని ఏకం చేశారు. వారందరికి ప్రచారం చేయగా వారు ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ ఇక్రమా రజి ఈ విజయాన్ని గూర్చిన శుభవార్తను సాయిబ్ పేరు గల ఒక వ్యక్తి ద్వారా హజ్రత్ అబూబకర్ రజి సన్నిధికి పంపించారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 292-293 ప్రచురణ  దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012).

హజ్రత్  ఇక్రమా రజి యమన్ వైపు బయలు దేరు ప్రస్తావన: హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి తమ లేఖలో (ఈ లేఖను గూర్చి ముందుగానే ప్రస్తావించడం జరిగింది. ) హజ్రత్ ఇక్రమారజి మార్గదర్శకం చేశారు. అనగా మహ్‌రహ్ యుద్ధం తరువాత యమన్ వైపు బయలుదేరుము. యమన్ తరువాత హజర్ మౌత్ వ్యవహారాలను చక్కదిద్దు క్రమంలో హజ్రత్ ముహాజిర్ బిన్ ఉమయ్య రజికు తోడుగా ఉండుము. ఉమ్మాన్ మరియు యమన్ మధ్యలో ఉన్న ప్రజలలో ఎవరు తిరుగుబాటుకు పాల్పడిన వారికి తగిన గుణపాఠంను నేర్పించుము అని గలదు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 291, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మయత్  లిబ్నాన్ 2012)

హజ్రత్ ఇక్రమా రజి గారు హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి గారి ఆదేశాలను పాటిస్తూ మహ్‌రహ్ నుండి యమన్‌కు బయలు దేరినారు. ఈ క్రమంలో వారు అబ్‌యన్‌కు చేరుకున్నారు. అబ్‌యన్ కూడ యమన్ దేశానికి చెందిన ఒక నగరమే. వారికి తోడుగా ఒక పెద్ద సైన్యమే ఉన్నది. ఆ సైన్యంలో మహ్‌రహ్ మరియు ఇతర తెగలకు చెందిన వారు సైనికులుగా ఉన్నారు. హజ్రత్ ఇక్రమా రజి తమ పూర్తి నివాసంను దక్షణ యమన్‌లోనే ఏర్పాటు

చేసుకున్నారు. అక్కడ ఉన్నటు వంటి నఖఅ మరియు హింయార్ తెగల వారితో యుద్ధం చేశారు. ఉత్తర యమన్ వైపు రావలసిన అవసరమే లేకుండెను.

హజ్రత్ ఇక్రమా రజి నఖఅ తెగకు చెందిన పారిపోయిన వ్యక్తులను పట్టుకొని తీసుకవచ్చిన తరువాత ఆ తెగ వారందరిని ఒకచోట ఏకం చేశారు. ఆపై వారిని ఇస్లాంను గూర్చి మీ అభిప్రాయం ఏమిటి? అని వారిని అడిగారు. అందుకు వారు మూర్ఖత్వపు కాలంలో కూడ మేము ధర్మబద్దులమే. ధర్మంపట్ల మాకు అభిమానం ఉండేది. మేము అరబ్‌లము ఎన్నడు ఒకరిపై మరొకరు దాడులు చేసుకోలేదు. కాని ఇకపై మా పరిస్థితి ఎలాంటుందో. ఎందుకనగా మేము ఈ ధర్మంలో ప్రవేశించాము. దీని ప్రాధాన్యతను మేము గుర్తించాము. దీని అభిమానం మా మనస్సులో నాటుకపోయింది. అనగా ఇస్లాం అభిమానం మా గుండెలలో స్థిరపడి పోయింది అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ ఇక్రమారజి వారు ఈ మాటలను మనస్ఫూర్తిగా పలుకుచున్నారా? లేక మాట వరసకు అంటున్నారా? అని పరిక్షించి చూశారు. అందుకు వారు మనస్ఫూర్తిగా పలుకుచున్నట్లుగా నిర్ధారనకు వచ్చింది. వారు వాస్తవానికి కూడ నిజాన్నే పలుకుచున్నారు. వారి ప్రజలు ఇస్లాం ధర్మంపై స్థిరముగానే ఉన్నారు. కాని వారిలో ఎవరైతే ధర్మభ్రష్టతను ఎంచుకున్నారో వారు మాత్రం పారిపోయారు. ఈ విధముగా హజ్రత్ ఇక్రమా రజి నఖఅ మరియు హింయార్ తెగల వారిని ధర్మభ్రష్టత్వపు ఆపవాదు నుండి కాపాడినారు. వారిని ఏకం చేయడం కోసం అక్కడే ఉండిపోయారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 298, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)(హజ్రత్ సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 233, ప్రచురణ బుక్ కార్నర్‌షోరూం జిల్హం)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 109)

అబ్‌యన్‌లో హజ్రత్ ఇక్రమా రజి బస చేయడం వలన అస్వద్ అన్సికి చెందిన మిగిలిన సమాజికులపై చాలా ప్రభావం పడింది. వారి పర్యవేక్షణ ఖైస్ బిన్ మక్షూ మరియు అరబ్ బిన్ మఅది కరిబ్ లు చేయుచున్నారు. సనఅ నుండి పారిపోయిన తరువాత ఖైస్ సనఅ చుట్టు ప్రక్కలనే తిరుగుతూ ఉండేవాడు. అమర్ బిన్ మఅది కరిబ్ అస్వద్ అన్సికి చెందిన లహాజ్ ప్రాంతంలో ఉన్నటు వంటి సమాజికులలో కలిసిపోయాడు. కాని హజ్రత్ ఇక్రమా అబ్‌యన్ చేరుకోగానే ఈ ఇరువురు అనగా ఖైస్ మరియు అమర్ బిన్ మఅది కరిబ్‌లు వారి రజితో యుద్ధం చేయుటకు ప్రజలను ఏకం చేశారు, ఆపై యుద్ధానికి కావాలసిన ఏర్పాటు ప్రారంభించారు. కాని త్వరలోనే ఇరువురిలో విభేదాలు తలెత్తాయి. వారు ఇరువురు ఒకరి నుండి మరొకరు విడిపోయారు. ఈ విధముగా హజ్రత్ ఇక్రమా రజి తూర్పు వైపు ఉన్నటు వంటి లహాజ్‌కు చేరుకోగానే అక్కడ ఉన్నటు వంటి ధర్మభ్రష్టుల సమూహాన్ని నాశనం చేయడంలో కీలక పాత్రను పోషించారు. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారం రచయిత సేలాబి అనువాదం, పుట 304, మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్)

యమన్ దేశానికి ప్రక్కనే హజర్ మౌత్ ప్రాంతంలో కిందా అనే తెగవారు నివాసం ఉండేవారు. ఆ ప్రాంతానికి హజ్రత్ జియాద్ బిన్ లుబైద్ రజి జకాత్ సేకరులుగా, పర్యవేక్షకులుగా ఉండేవారు. వారు జకాత్ విషయంలో కఠినముగా వ్యవహరించడం వలన అక్కడి ప్రజలు వారికి వ్యతిరేకముగా తిరుగుబాటు ప్రారంభించారు. అందువలన హజ్రత్ ఇక్రమా రజి మరియు హజ్రత్ ముహాజిర్ బిన్ ఉమయ్యా రజి లు ఇరువురు వారికిసహాయంను అందించారు. ఈ ఘటనకు చెందిన వివరాలు హజ్రత్ ముహాజిర్ బిన్ ఉమయ్యా రజి గారి ప్రస్తావనలో తెలుపబడును. మొత్తానికి హజ్రత్ ఇక్రమా రజి ధర్మ భ్రష్టులతో యుద్ధం చేసిన తరువాత మదీనా తిరిగి వెళ్ళుటకు ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో వారికి తోడుగా నుఅమాన్ బిన్ జవాన్ కుమార్తె కూడ ఉన్నది. ఈమేను వారు రజి యుద్ధ మైదానంలోనే వివాహం చేసుకున్నారు. ఇంతకు ముందు ఉమ్మెతైమీమ్ మరియు మజాఅల కుమార్తెను పెళ్ళి చేసుకున్న కారణంగా హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను కోపగించుకున్నారు అనే విషయం తెలిసినప్పటికి వారు అనగా హజ్రత్ ఇక్రమా ఆమేను వివాహం చేసుకున్నారు. ఆ కోపంను గూర్చిన ప్రస్తావన గత జుమా ప్రసంగంలో తెలియజేశాను. ఈ కారణంగా హజ్రత్ ఇక్రమా రజి గారి సైన్యంలో అనేక మంది సైనికులు వారి నుండి విడిపోయారు. ఈ వ్యవహారం హజ్రత్ ముహాజిర్ రజి వద్ద ప్రస్తావించారు. కాని వారు ఎలాంటి తీర్మాణం చేయలేక పోయారు. కావున ఈ విషయాలన్నింటిని హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి సన్నిధికి వ్రాసి పంపి వారి రజినుండి మార్గదర్శకాలను కోరినారు.

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు. ఇక్రమా పెళ్ళి చేసుకోని ఎలాంటి తప్పు చేయలేదు. అలా ఎవరైతే విమర్శించారో మొత్తానికి వారికి సంతృప్తిని కల్గించు సమాధానం లభించింది. కొందరు ఈ విషయాన్ని ఈ విధముగా కూడ తెల్పుతుంటారు. హజ్రత్ ఇక్రమా రజిను విమర్శించడానికి గల కారణమేమనగా నుఅమాన్ బిన్ జవాన్ ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని తన కుమార్తెను పెళ్ళి చేసుకొమ్మని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను వేడుకున్నారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విన్నపాన్ని తిరస్కరించారు. కావున ఈ విషయం తెలిసిన హజ్రత్ ఇక్రమా రజి సైన్యంలో ఉన్నటు వంటి కొందరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అదర్శంలో నడుస్తూ హజ్రత్ ఇక్రమా రజి కూడ ఆ పెళ్ళిని నిరాకరించినచో బాగుండేది అని అభిప్రాయ పడ్డారు. కాని హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిను ఈ అధారంను అంగీకరించలేదు. పైగా ఇది తప్పుడు ఆలోచన అని తేల్చి హజ్రత్ ఇక్రమా రజి పెళ్ళి ధర్మబద్ధమైనదనే తెల్పినారు.

హజ్రత్ ఇక్రమా రజి తన భార్యతో కలిసి మదీనాకు వచ్చారు. అదే విధముగా సైన్యంలో ఎవరైతే వారి రజి విమర్శించి వారిని వదిలి వెళ్ళిపోయారో వారు కూడ మరల వారి రజిని కలిసారు. (హజ్రత్ సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్, పుట 242,243, షిర్కత్ ప్రింటింగ్ ప్రెస్ లాహోర్).

అస్మా బిన్త్ నుఅమాన్ బిన్ జవాన్. ఈ యువతిని గూర్చిన సంక్షిప్త సమాచారం ఈ విధముగా గలదు. హజ్రత్ ఇక్రమా రజి ఏ యువతిని పెళ్ళి చేసుకున్నారో ఆ యువతిని గూర్చి బుఖారి మరియు ఇతర అహాదీస్ గ్రంథాలలో ఈ విధముగా పేర్కొనబడి యున్నది. ఈ యువతిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకున్నారు. కాని అప్పగింతల కన్న ముందే ఈ యువతి వ్యవహారికంలో పొరపాటు ఉన్నందున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యువతిని వారి తెగవారి వద్దకు తిరిగి పంపించారు. వారి పేరు మరియు సంఘటనల విషయంలో చాలా విభేదాలు ఉన్నాయి. కొందరు ఆ యువతిని హజ్రత్ ముహాజిర్ బిన్ ఉమయ్యా పెళ్ళి చేసుకున్నట్లుగా పేర్కొన్నారు. మొత్తానికి ఈ ఘటనను గూర్చి వివరముగా తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి యల్లాహ్ తాలా అన్‌హు ఇలా లిఖించారు. అరబ్‌ను జయించినప్పుడు ఇస్లాం వ్యాప్తి చెందసాగింది. ఈ క్రమంలోనే కిందా తెగకు చెందిన అస్మా లేదా ఉమైమ అనే ఒక యువతి ఉండేది. ఆమేను జౌవనియా యా బిన్త్‌లు జవాన్ అని కూడ పిలుస్తారు. ఆ యువతి సోదరుడు లుఖ్మాన్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని నేను మా జాతికి చెందిన వారికి ప్రతినిధిగా ఇక్కడకు వచ్చాను. ఆపై అతడు మరల విన్నవించుకున్నాడు. అనగా తన సోదరిని రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకున్నచో బాగుండును అని కూడ తెలిపాడు. తన సోదరికి గతంలోనే వివాహం జరిగిందని, ఇప్పుడు వితంతువుగా ఉంటుందని, చాలా అందముగా ఉంటుంది, కావున మీరే ఆ యువతిని వివాహాన్ని చేసుకోండి అని కూడ విన్నవించుకున్నాడు. ఈ విషయాన్ని స్వయముగా అతడే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కూడ తెలిపాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్ దేశమంతయు ఐక్యమత్యంగా ఉండాలని కోరుకుంటున్నారు కావున అతని విన్నపాన్ని హుజూర్ (స) స్వీకరించారు. ఈ క్రమంలోనే 12.5 ఔకియాల మెహర్‌పై నిఖాచేసుకుంటాను అని తెలిపారు. అందుకు అతడు ఇలా అన్నాడు. ఓ రసూలుల్లాహ్ (స) ! మేము ఉన్నత కుటుంబానికి చెందినవారము. మెహర్ తక్కువగా ఉన్నది కదా! అని అన్నారు.

హుజూర్ (స) ఇలా తెలిపారు: ఇంతకు మించిన మెహర్‌ను నేను నా ఏ శ్రీమతికి గాని, ఏ యువతికి గాని కేటాయించలేదు. అప్పుడు వారు సంతృప్తి చెందగా నిఖా చదువించడం జరిగింది. అప్పుడు మరల ఆ వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మీరు ఎవరినైన పంపించి మీ శ్రీమతిని రప్పించుకోండి అని విన్నవించుకున్నారు. అందుకు అబూ ఉసయ్యద్ రజికు ఈ పని కోసం పంపించారు. కావున వారు తమ బాధ్యతను నెరవేర్చుటకు వెళ్ళారు. జౌనియా వారిని ఇంటికి పిలిచారు. అందుకు హజ్రత్ అబూ ఉసయ్యద్ రజి వారితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శ్రీమతులపై ముసుగు ఆదేశం అవతరించింది అని తెలిపారు. అప్పుడు వారు రెండవ

మార్గదర్శకం తెలుసుకోగా, వారికి వారు రజి వివరించారు. ఫలితముగా వారిని ఒంటెపై కూర్చొబెట్టుకొని మదీనాకు తీసుకవచ్చారు. వారిని ఖర్జూర చెట్లు ఉన్నటు వంటి ఒక ఇంట్లో విడిది చేయించారు. వారితో పాటు వారి పర్యవేక్షకురాలు మరియు కొంత మంది బంధువులు కూడ వచ్చారు. హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా వ్రాసారు: మన దేశంలో కూడ సంపన్నులు పెళ్ళి కూతురుకు ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవడం కోసం ఒక పని మనిషిని తోడుగా పంపిస్తుంటారు. ఈ పెళ్ళి కూతురు చాలా అందముగా ఉ ంటుందని ప్రాచుర్యం పొందినది కావున నూతన పెళ్ళి కూతురును చూడడానికి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి మహిళలు వారిని చూడాలను కున్నారు. ఈ క్రమంలోనే మదీనాకు చెందిన కొందరు మహిళలు వారి వద్దకు చేరుకున్నారు. ఆ పెళ్ళి కూతురు తరువాత తెల్పిన విషయాన్ని చూసినచో ఒక మహిళ ఆ పెళ్ళి కూతురుకు కొన్ని విషయాలను నేర్పించింది. అనగా మొదటి రోజు నుండే తన ఆధిపత్యంను చూపించాలి. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ వద్దకు వచ్చినప్పుడు మీ నుండి అల్లాహ్ శరణు వేడుకుంటున్నాను అని పలుకుము. అప్పుడు వారు నీకు ఇంకా దగ్గరవుతారు అని చెప్పింది. హ॥జ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా వ్రాసారు: ఒకవేళ ఈ విషయం వారి అనగా ఆ పెళ్ళి కూతురు కల్పితం కానిచో ఇందులో ఆశ్చర్యపోవలసిన పని లేదు. ఎందుకనగా ఇలాంటి పదాలు పలికించడం కోసం ఏ దాంబికుడైన తన భార్యతో లేదా ఆ పెళ్ళి కూతురు బంధువులతో ఇలాంటి చిల్లర పనులు చేయించవచ్చును. మొత్తానికి ఆ నూతన పెళ్ళి కూతురు వచ్చిన విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ విడిది ఇంటికి వెళ్ళారు. అహదీస్‌లలో ఈ విధముగా ఆయా పదాలు పొందుపర్చబడ్డాయి. వాటి అనువాదం ఇలా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శ్రీమతి వద్దకు వెళ్ళి వారితో నిన్ను నీవుగా అంకితం చేసుకొనుము అని అన్నారు. అందుకు ఆ మహిళ ఒక రాకుమారి ఒక సాధారణ వ్యక్తికి తనను తాను అంకితం చేసుకోగలదా? అని అడిగింది. నవూజు బిల్లాహ్ తనకు తాను గొప్పదానిగా భావించుకున్నది. అబూ సయీద్ రజి ఇలా తెలిపారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అపరిచితం వలన భయపడుతుందని భావించి ఆమేకు ధైర్యాన్ని ఇవ్వడానికి తమ చేతిని ఆ మహిళ శరీరంపై వేశారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతిని వేస్తుండగానే ఆ మహిళ చాలా హేయమైన పదాలను అనగా నేను మీ నుండి అల్లాహ్ శరణు కోరుచున్నాను అని పలికింది. ప్రవక్తలు దేవుని పేరును వినగానే గౌరవంతో పరవశించిపోతూ దేవుని వైభవాన్ని కొనియాడుతుంటారు కావున ఆ పదాలు వినగానే హుజూర్ (స) వెంటనే ఆ మహిళతో నీవు ఒక గొప్ప అస్థిత్వున్ని ఆధారం చేసుకొని అతని శరణు వేడుకున్నావు. నిశ్చయముగా అతడే శరణంను ఇచ్చువాడు. కావున నేను నీ విన్నపాన్ని స్వీకరిస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. ఆపై వెంటనే అక్కడి నుండి బయటికి వచ్చి ఇలా అన్నారు. ఓ అబూ ఉసయ్యద్! ఈమేకు రెండు వస్త్రాలు ఇచ్చి ఈమెను వారి పుట్టింటి వారికి అప్పగించి రమ్ము. ఆ తరువాత ఆ మహిళకు మెహర్ గాకుండా ఉ పకారంగా రెండు వస్త్రాలను కూడ ఇవ్వమని ఆదేశించారు.

దూదితో నేసిన చాలా అందమైన తెల్లటి రెండు పొడువైన వస్త్రాలు. తద్వారా వైవాహిక సంబంధానికి ముందే విడాకులు ఇవ్వబడిన మహిళలను చెందిన ఖుర్‌ఆన్ ఆదేశం వలా తన్‌సవూల్ ఫజ్‌ల బయినకుం నెరవేరునట్లు చూశారు. హుజూర్ (స) ఆ మహిళను సాగనంపారు. అబూ ఉసయ్యద్ రజియే ఆమెను వారి ఇంట్లో దింపి వచ్చారు. ఆ తెగవారికి ఈ చర్య చాలా బాధను కల్గించింది. అందుకు వారు ఆమెను చాలా నిందించారు. కాని ఆమె మాత్రం ఇది నా దురదృష్టం అని మాత్రమే సమాధానం ఇచ్చారు. కొన్ని సార్లు ఆమే నాకు ఇలాంటి పదాలు నేర్పించి మోసం చేశారు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ వద్దకు వచ్చినప్పుడు నీవు వారి నుండి దూరంగా వెళ్ళుము. ద్వేషించినట్లుగా వ్యవహరించుము. ఇలా చేసినచో నీ ఆధిపత్యమే కొనసాగుతుందని వారు చెప్పారు అని కూడ చెప్పింది. ఇదే కారణమా? లేక మరేదైన కారణమైనా ఉండవచ్చును. మొత్తానికి అయిష్టాన్ని ప్రదర్శించింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమే నుండి దూరమై ఆమేను వారి ఇంటికి పంపించారు. (తఫ్సీర్ కబీర్ సంపుటి 2, పుట 533-535)

హ॥జ్రత్ ఉసైయ్యద్ రజి అనే అనుచరుడి ప్రస్తావనలో ఈ ఘటనను గతంలో కూడ ప్రస్తావించాను. మొత్తానికి హ॥జ్రత్ ఇక్రమా రజి కింద, హజార్ మౌత్ నుండి యమన్ మరియు మక్కా మార్గం ద్వారా తిరిగి వచ్చారు. వారు రజి మదీనాకు చేరుకోగానే హ॥జ్రత్ అబూబకర్ రజి ఖాలిద్ బిన్ సయీద్‌కు సహాయంను అందించుటకు బయలు దేరమని ఆదేశించారు. హ॥జ్రత్ ఇక్రమా రజి ధర్మభ్రష్టులను అణిచివేయడానికి ఉపయోగించిన సైన్యానికి సెలువు ప్రకటించారు. హ॥జ్రత్ అబూబకర్ రజి వారికి ప్రత్యన్మయముగా మరొక సైన్యాన్ని ఏర్పాటు చేశారు. అందుకే వారు రజి మీరు చాలా అలసిపోయి ఉన్నారు, చాలా యుద్దాలలో పాల్గొన్నారు. కావున మీరు సెలువు తీసుకోండి అని పాత సైన్యానికి సెలువు ప్రకటించారు. మొత్తానిఇ హ॥జ్రత్ అబూబకర్ రజి మరొక సైన్యాన్ని తయారు చేసి వారికి అప్పగిస్తూ ఇక్రమా పతాకం క్రింద సిరియా వైపు యుద్ధం చేయుటకు బయలు దేరండి అని వారిని కూడ ఆదేశించారు. (సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహార శైలి. సెలాబి పుట 433, అనుబంధం ప్రచురణ మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్)

అక్కడ హ॥జ్రత్ ఇక్రమా రజి చాలా వీరోచితంగా పోరాడినారు. అలా విరోచితముగా పోరాడుతూనే వీరమరణం పొందారు. ఈ వీరమరణంను గూర్చి ఇన్షా అల్లాహ్ సిరియా యుద్ధాల సందర్భాలలో ప్రస్తావించెదను.

మరల 5వ యుద్ధం: హ॥జ్రత్ షుర్‌హబీల్ బిన్ హస్నా రజి ధర్మభ్రష్టులతో చేసిన యుద్ధం ఇది. హ॥జ్రత్ అబూబకర్ రజి హ॥జ్రత్ ఇక్రమా రజిను ముసైల్మా తో యుద్ధం చేయడం కోసం యమామ పంపించారు. ఆ తరువాత వారి వెనకాల హ॥జ్రత్ షుర్‌హబీల్ బిన్ హస్నా రజిను కూడ యమన్‌కు పంపించారు. హ॥జ్రత్ షుర్‌హబీల్ బిన్ హస్నాను గూర్చిన సంక్షిప్త పరిచయం ఇలా గలదు: హ॥జ్రత్ షుర్‌హబీల్ బిన్ హస్నా రజి తండ్రి గారి పేరు అబ్దుల్లాహ్ బిన్ ముతాఅ మరియు తల్లి పేరు హస్నా. కొందరు వారిని కిందాగా మరి కొందరు వారిని మైమీమిగా పేర్కొన్నారు. షుర్‌హబీల్ బాల్యంలోనే వారి తండ్రి మృతి చెందాడు. కావున వీరి తల్లి పేరుమీద షుర్‌హబీల్ బిన్ హస్నాగా పిలువబడ్డారు. హ॥జ్రత్ షుర్‌హబీల్ రజి ప్రారంభకాలంలోనే ఇస్లాంను స్వీకరించారు. వారు రజి తమ సోదరులతో కలిసి హబ్షా వైపు ప్రస్తానం చేశారు. వారు హబ్షా నుండి తిరిగి వచ్చిన తరువాత వారు మదీనాలోని బనూ జురైఖా వారి గృహాలలో బస చేశారు. ఖిలాఫత్ రాషిదాలో వీరు ప్రముఖ సైన్యాధ్యక్షులుగా పని చేశారు. హిజ్రి 18వ సంవత్సరంలో 67 సంవత్సరాల వయస్సులో తావూన్ అమ్వాస్‌తో మృతి చెందారు. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్పహాబ సంపుటి 2, పుట 619-620, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

మొత్తానికి ముందుగా ప్రస్తావించినట్లుగా ఇక్రమా రజి హ॥జ్రత్ అబూబకర్ రజి హ॥జ్రత్ షుర్‌హబీల్ రజి చేరుకోవడానికి ముందే దాడి చేయకూడదని ఆదేశించిన తరువాత కూడ తొందరపాటుతో హ॥జ్రత్ షుర్‌హబీల్ రజి చేరుకోవడానికి ముందే విజయ కీర్తి తనకే దక్కాలనే ఉ ద్దేశంతో ముసైల్మాతో యుద్ధం ప్రారంభించాడు. కాని ముసైల్మా వీరిని వెనుకకు పంపించాడు. హ॥జ్రత్ ఇక్రమా ఈ ఓటమిని గూర్చి హ॥జ్రత్ అబూబకర్ రజికు సమాచారం అందించారు. అందుకు ముందుగా తెల్పినట్లుగా హ॥జ్రత్ అబూబకర్ రజి వారిని హెచ్చరిస్తూ ఒక లేఖ వ్రాసారు: ఈ పరాజయపు మచ్చతో మదీనాకు రావద్దు. ప్రజలలో పిరికితనం జనించవచ్చును. కావున నీవు ఉమ్మాన్ వైపు బయలు దేరుము అని ఆదేశించారు. మరోవైపు హ॥జ్రత్ షుర్‌హబీల్ రజి మార్గమధ్యలో ఉండగానే వారికి కూడ హ॥జ్రత్ ఇక్రమా పరాజయం పొందిన విషయం తెలిసింది. కావున వారు ముందుకు వెళ్ళకుండా అక్కడే ఉండిపోయారు. హ॥జ్రత్ అబూబకర్ రజిను నూతన ఆదేశాలు పంపించమని రాయబారిని పంపారు. హ॥జ్రత్ అబూబకర్ రజి వారికి నీవు ఉ న్నచోటనే ఉండుము. అని సమాధానం పంపించారు. (హ॥జ్రత్ అబూబకర్ రజి ప్రభుత్వ లేఖలు, ఖుర్షీద్ అహ్మద్ ఫారూఖ్, కితాబు మీల ప్రచురణ జావేద్ బుక్ ప్రెస్ పుట 43)

హ॥జ్రత్ అబూబకర్ రజి షుర్‌హబీల్ కు ఇలా లేఖ వ్రాసారు: మీకు నా రెండవ ఆదేశం లభించునంత వరకు మీరు యమామకు సమీపంలోనే ఉండండి. ఏ వ్యక్తితో అనగా ముసైల్మాతోయుద్ధం చేయమని పంపించడం జరిగిందో అతనితో యుద్ధం చేయకుము. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 391, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012).

మరల హ॥జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి హ॥జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను యమామ యుద్ధం కోసం నియమించిన తరువాత హ॥జ్రత్ షుర్‌హబీల్ బిన్ హస్నా రజికు ఈ విధమైన ఆదేశాన్ని పంపారు. ఖాలిద్ బిన్ వలీద్ రజి

వచ్చి మిమ్ములను కలుస్తాడు. యమామ యుద్ధంలో విజయం సాధించిన తరువాత మీరు ఖుజాఅ తెగవారితో యుద్ధం చేయుటకు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజికు సహకరించండి. అక్కడి తిరుగుబాటుదారులను, ఇస్లాంను స్వీకరించకుండా ఇస్లాంను తుదముట్టించాలని ప్రయత్నించువారిని అణిచివేయండి. వారు కేవలం తిరస్కరించడమే కాకుండా తీవ్రముగా వ్యతిరేకిస్తున్నారు. (హజ్రత్ అబూబకర్ రజి ప్రభుత్వ లేఖలు, ఖుర్షీద్ అహ్మద్ ఫారూఖ్, కితాబు మైలా ప్రచురణ జావేద్ బట్ ప్రెస్ పుట 24)

ఖుజాఅ కూడ అరబ్‌కు చెందిన ప్రముఖ తెగలలో ఒకటి. ఈ తెగ మదీనాకు 10 రోజుల దూరంలో అల్ ఖురాఅ అనే లోతట్టు ప్రాంతానికి ముందు స్వాలిహ్ నగరానికి పశ్చిమాన గలదు. (ఫ్రాంగ్ సీరత్ పుట 237, జవార్ అకాడమి కరాచి)

మొత్తానికి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఆదేశానుసారం హజ్రత్ షుర్‌హబీల్ రజి తమ సైన్యాన్ని తీసుకొని ఎదురు చూడసాగారు. కాని ముసైల్మా కజ్జాబ్‌యే స్వయముగా ముందుకు వచ్చి వీరితో యుద్ధంచేశాడు.

ఈ విషయాన్ని గూర్చి ప్రస్తావించుతూ రచయిత ఇలా పేర్కొన్నాడు: హజ్రత్‌ఖాలిద్ బిన్ వలీద్ రజి యమామకు చేరుకొను మార్గంలోనే ఉండగా ముసైల్మా తన సైన్యాన్ని తీసుకొని హజ్రత్ షుర్‌హబీల్ సైన్యంతో సైనిక చర్యలు చేపట్టాడు. అలా వారిని కూడ వెనుకకు పంపించాడు. కొంత మంది చరిత్రకారులు మాత్రం హజ్రత్ షుర్‌హబీల్ రజి కూడ హజ్రత్ ఇక్రమా రజి చేసిన తప్పునే చేశారని పేర్కొన్నారు. అనగా ముసైల్మాను జయించిన కీర్తి తాను సంపాదించుకోవాలనే ఆకాంక్షతో ముందుకు కదిలారు. కాని వారు కూడ ఓటమిపాలై వెనుదిరుగ వలసి వచ్చింది. కాని వాస్తవం అది కాదు. హజ్రత్ షుర్‌హబీల్ రజి హజ్రత్ ఖాలిద్ రజితో కలిసి ఎక్కడ తమకు నష్టాన్ని చేకూర్చుతారో అనే భయంతో యమామ సైన్యం స్వయముగా ముందుకు వచ్చి ముస్లిం సైన్యంపై దాడి చేసింది. ఆపై వారిని ఓడించివారిని అక్కడి నుండి వెనుకకు పంపింది. అలా వారు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజికు వద్దకు చేరుకోగా, అన్ని విషయాలను తెలుసుకున్నాక వారు హజ్రత్ షుర్‌హబీల్ రజిను మందలించారు. హజ్రత్ ఖాలిద్ రజి ఆలోచన ప్రకారం ఒకవేళ శత్రువును ఎదురించు బలం లేనప్పుడు వారికి బలం చేకూరు వరకు లేదా సహాయం అందు వరకు ఎదురు చూడాలి కదా!. బలం లేకున్న కూడ శత్రువుతో పోరాడినారు. ఫలితముగా యుద్ధంలో ఓటమిని చూడవలసి వచ్చింది.

(హజ్రత్ సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 190, ప్రచురణ షిర్కత్ ప్రిటింగ్ ప్రెస్ లాహోర్)

మొత్తానికి తరువాత హజ్రత్ షుర్‌హబీల్ రజి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజితో యుద్ధంలో పాల్గొన్నారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హజ్రత్ షుర్‌హబీల్ రజిను ప్రథమ సైన్యానికి పర్యవేక్షకుడిగా నియమించారు. అనగా సైన్యపు ముందు భాగానికి నాయకుడిగా నియమించారు. కుడి, ఎడమ, వెనుక భాగాలకు జైద్ బిన్ ఖత్తాబ్ రజిను మరియు అబూ హుజైఫా బిన్ ఉత్బా బన్ రబిఅలను నియమించారు. (సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం వ్యవహారశైలి. డాక్టర్ అలీ ముహమ్మద్ సెలాబి పుట 355, మక్తబల్ పుర్ఖాన్, ముజఫర్ ఘడ్ పాకిస్తాన్)

యమామ యుద్ధం తరువాత హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఆదేశాల మేరకు హజ్రత్ షుర్‌హబీల్ రజి బనూ ఖజాఅ కు చెందిన తిరుగుబాటు దారులతో యుద్ధం చేయడం కోసం హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజితో కలిసి పోయారు.

ఈ క్రమంలోనే ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ షుర్‌హబీల్ రజి మరియు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఖుజాఅకు చెందిన తిరుగుబాటు దారులపై దాడులు చేశారు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి సఅద్ మరియు బలఖ్ తెగలపై దాడి చేశారు. హజ్రత్ షుర్‌హబీల్ రజి కలబ్ మరియు వారికి సహకరిస్తున్న తెగలపై యుద్ధం చేశారు. (తారీఖ్ ఇబ్నే ఖల్దూన్ సంపుటి 2, పుట 440, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2016)

6వ యుద్ధం: ఇది హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ధర్మభ్రష్టులతో చేసిన యుద్ధం. హజ్రత్ అబూబకర్ రజి ఒక పతాకంను హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజికు అందించారు. ఆపై వారిని ఖుజాఅ, వదిఅ, హారిస్ తెగలతో యుద్ధం చేయమని ఆదేశాలు పంపించారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 257, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహూరూత్ 2012)

ఖుజాఅ కూడ అరబ్‌కు చెందిన ఒక ప్రముఖ తెగ. ఈ తెగ వారు అల్ ఖుర్ఆ అనే లోతట్టు ప్రాంతానికి ముందు మరియు స్వాలిహ్ నగరాలకు పశ్చిమ దిశలో నివాసముంటుంది. (ఫ్రాంగ్ సీరత్, పుట 237, జవార్ అకాడమి, కరాచి)

హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజిను గూర్చిన సంక్షిప్త పరిచయం ఇలా గలదు: వీరి పేరు అమర్ కాగా, వీరి బిరుదు అబ్దుల్లాహ్ బిన్ అబూ అబ్దుల్లాహ్ అని గలదు. లేదా కొందరి దృష్టిలో అబూ ముహమ్మద్ అని గలదు. వీరి రజి తండ్రి గారి పేరు ఆస్ బిన్ అవాయిల్. వీరి రజి తల్లి గారి పేరు నాబిఘా బిన్త్ హర్‌మలా. మరొక కథనము మేరకు వీరి రజి తల్లి పేరు సల్మా అని కూడ పేర్కొనడం జరిగింది. నాబిఘా వారి బిరుదు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి హిజ్రి 8వ సంవత్సరంలో మక్కా విజయానికి 6 నెలల ముందు ఇస్లాంను స్వీకరించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రి 8వ సంవత్సరంలో వీరి రజిను ఉమ్మాన్ ప్రాంత జకాత్ సేకరులుగా, పర్యవేక్షకులుగా నియమించారు. వీరు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించు వరకు ఆ పదవిపైనే కొనసాగారు. ఆ తరువాత వారు రజి సిరియా దేశపు యుద్ధాలలో పాల్గొన్నారు. హజ్రత్ ఉమర్ రజి గారి ఖిలాఫత్ కాలంలో ఫలస్తీన్‌కు అధికారిగా కూడ కొనసాగారు. వారి ప్రత్యేక కార్యక్రమాలలో ఈజిప్ట్‌ను జయించిన విజయం ఒకటి. ఈజిప్ట్‌ను జయించిన తరువాత హజ్రత్ ఉమర్ రజి వారిని ఈజిప్ట్‌కు అధికారిగా నియమించారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో ఈజిప్ట్ యొక్క అధికారం నుండి వైదొలిగించబడ్డారు. ఆ తరువాత వారు ఫలస్తీన్‌లో ఎవరితో సంప్రదింపులు జరుపకుండా ఒంటరిగా నివాసం ఉండిపోయారు. అమీరే ముఆవియా వారి రజిను మరల ఈజిప్ట్‌కు అధికారిగా నియమించారు. అలా వారు తమ మరణం వరకు ఆ పదవిలోనే కొనసాగారు. హిజ్రి 43వ సంవత్సరంలో వీరు రజి మృతి చెందినట్లుగా చెప్పుకోవడం జరుగుతుంది. కొందరు మాత్రం హిజ్రి 47వ సంవత్సరంలో మృతి చెందినట్లు మరి కొందరు హిజ్రి 48వ సంవత్సరంలో మృతి చెందినట్లు, ఇంకా కొంత మంది హిజ్రి 51వ సంవత్సరంలో మృతి చెందినట్లు తెల్పుతారు. కాని హిజ్రి 43వ సంవత్సరంలో మృతి చెందిన కథనమే సరైనదిగా భావిస్తుంటారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 232-234, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహూరూత్ 2016)

హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి చాలా సున్నితముగా, తీయదనముతో మాట్లాడేవారు. గొప్పగా సంభాషించేవారు. రాజకీయవేత్త, సైన్యాధ్యక్షులు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరు అకస్మిక దాడులు చేయడంలో నేర్పరి అని నమ్ముచుండేవారు. అమర్ బిన్ ఆస్ రజి వారి కుమారుడు అబ్దుల్లాహ్ మరియు ఉమ్మే అబ్దుల్లాహ్‌లతో కలిసిన ఈ కుటుంబం చాలా గొప్ప కుటుంబంగా భావించబడేది. (అట్లస్ సీరత్‌నబ్వీ పుట 386, దారుల్ ఇస్లాం పాకిస్తాన్)

మరొక రచయిత ఇలా వ్రాసారు: హజ్రత్ అబూబకర్ రజి 11 పతాకాలను సిద్ధం చేశారు. వాటిలో ఒకదానిని అమర్ బిన్ ఆస్ రజికు అప్పగించారు.

వారు రజి వారిని ఖుజాఅ ప్రాంతంలోని ధర్మభ్రష్టులతో యుద్ధం చేయడానికి పంపించారు. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలో ఖుజాఅ తెగవారితో జరిగిన యుద్ధం జాతుల్ సలాసిల్ లో వీరు కూడ పాల్గొన్నారు. కావున ఆ తెగవారి స్థితిగతులన్నియు, వారిని చేరుకోవడానికి ఉన్న మార్గాలన్నియు వీరికి చాలా బాగుగా తెలుసును.

(ఫాతేహ్ ఆజం హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ముహమ్మద్ ఫర్జ్ మిస్రి, పుట 109 అనువాదం, ప్రచురణ నఫీస్ అకాడమీ కరాచి)

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజిను హిజ్రి 8వ సంవత్సరం జుల్ హజ్జు మాసంలో ఉమాన్‌కు చెందిన ఇద్దరు నాయకులు జైఫర్ మరియు అబ్బాద్ పిస్రాన్ జులందిల వద్దకు ఒక ప్రచార లేఖ వ్రాసి పంపారు. ఈ రాయబార కార్యక్రమం చాలా విజయ వంతమైనది. ఉమ్మాన్ ప్రజానికం, హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి చేతిలో బైఅత్ చేసి ఇస్లాంను స్వీకరించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ వారి రజినే ఉమ్మాన్ ప్రాంతంలో జకాత్ సేకరులుగా నియమించారు. వారు రజి ఉమ్మాన్‌లోనే నివాసముండే వారు. వారి రజికి హజ్రత్ అబూబకర్ రజి గారి లేఖ ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణ వార్త తెలిసింది. హుజూర్ (స) పరమ

పదించిన తరువాత అరబ్‌కు చెందిన అనేక తెగలవారు ధర్మభ్రష్టతను అవలంభించారు. వారిని అణిచివేయడం కోసం హజ్రత్ అబూబకర్ రజి అమర్ బిన్‌ఆస్ రజిను ఉమ్మాన్ నుండి పిలిపించారు. హజ్రత్ అబూబకర్ రజి గారి ఆదేశం మేరకు వారు రజి ఉమ్మాన్ నుండి మదీనాకు చేరుకున్నారు.

(సీరత్ హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి డాక్టర్ హసన్ ఇబ్రాహీం హసన్ అనువాదం పుట 49-53, ప్రచురణ మక్తబల్ జదీద్ లాహోర్)

ధర్మభ్రష్టత్వపు అల్లరులు, తిరుగుబాటులను అణిచివేయడం కోసం హజ్రత్ అబూబకర్ రజి 11 మంది అమీరులను నియమించారు. అప్పుడే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి హజ్రత్ షుర్‌హబీల్ బిన్‌హస్నా రజికు ఈ విధముగా ఆదేశించారు. యమామ యుద్ధం విజయవంతంగా ముగియగానే ఖుజాఅ తెగ వైపు బయలు దేరుము. హజ్రత్ అమర్ బిన్‌ఆస్‌కు రజికు సహకరించుతూ అక్కడి తిరుగుబాటు దారులను, ఇస్లాంను స్వీకరించ కుండా అడ్డుకునేవారిని, ముసల్మానులను ఇబ్బందులకు గురి చేయువారిని అణిచివేయుము అని ఆదేశించారు. (హజ్రత్ అబూబకర్ రజి గారి ప్రభుత్వ లేఖలు, ఖుర్షీద్ అహ్మద్ ఫారూఖ్, కితాబు మైలా ప్రచురణ జావేద్‌బట్ ప్రెస్ పుట 43)

ఈ క్రమంలోనే హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి మరియు హజ్రత్ షుర్‌హబీల్ రజి ఇరువురు కలిసి బనూ ఖుజాఅకు చెందిన తిరుగుబాటు దారులకు వ్యతిరేకముగా అణివేత కార్యక్రమాలను ప్రారంభించారు. వారిని పట్టుకోవడం ప్రారంభించారు. ఆ వివరణలను గూర్చి ఒక రచయిత ఇలా వ్రాసారు: బనూ ఖుజాఅ తెగవారు వారి ఇష్టానుసారంగా ఇస్లాంను స్వీకరించలేదు. ఇతర తెగల వారివలే భయంతో లేదా సిరి సంపదలకు ఆశపడి ఇస్లాంను స్వీకరించారు. వారి హృదయాలు మాత్రం ఇస్లాం పట్ల అభిమాన రహితముగానే ఉన్నవి. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించిన తరువాత వారు ముసల్మానులు బలహీనులని భావించి వారు జకాత్ చెల్లించుటకు తిరస్కరించారు. ఖిలాఫత్ ఆస్థానం నుండి ఆదేశం రావడం తోనే అమర్ బిన్ ఆస్ రజి తమ సైన్యాన్ని తీసుకొని ఆ మార్గం ద్వారనే జుజామ్ వైపు గతంలో వెళ్ళినట్లు బయలుదేరినారు. అక్కడికి చేరుకొని చూడగా బనూ ఖుజాఅ వారు యుద్ధం కోసం సిద్ధముగా ఉండడం కనిపించింది. యుద్ధం ప్రారంభమైనది. భీకర పోరాటం జరిగింది. గతంలో వలే ఈ సారి కూడ ఖుజాఅ వారు ఓటమిని చవిచూశారు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి వారి నుండి జకాత్ సేకరించి మరల వారితో ఇస్లాంను స్వీకరింపజేసి విజయ వంతముగా, మదీనా కు తిరిగి వచ్చారు. (ఫాతేహ్ ఆజం హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ముహమ్మద్ ఫర్జ్ మిస్రి అనువాదం, పుట 109, ప్రచురణ నఫీస్ అకాడమీ కరాచి)

మిగిలిన యుద్ధాలను గూర్చి ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించ బడును. (అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 08 జులై 2022, పుట 5-9).

---

(10వ పేజి తరువాత) మత సామరస్యతతో కూడిన సమావేశాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఇకపై మాకు లేదు అని భావించకూడదు. ఇప్పటి వరకు మీరు ఏర్పాటు చేసిన ఒకటి రెండు సమావేశాలు మస్జిద్ నిర్మాణం కోసం చేపట్టినవి మాత్రమే. అందుకే ఇకపై కూడ ఇలాంటి మత సామరస్యతకు చెందిన సమావేశాలను ఏర్పాటు చేస్తూనే ఉండాలి. సర్మధర్మ సమ్మేళనపు కార్యక్రమాలు కూడ నిర్వహించాలి. అప్పుడే మత సామరస్యత నెలకొంటుంది. ఓర్పు కూడ తెలుస్తుంది. ఈ భవనలే అనగా మేము అన్ని మతాల వారిని గౌరవిస్తాము, వారి మనో భావాలను అర్థం చేసుకుంటాము వంటివి ఒక నిజమైన ముస్లిం వ్యక్తి నుండి ఇతరుల కొరకు వెలువడాలి. (తదుపరి సంచికలో).

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

## హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి పర్యటనలు:(25 జూన్2013, మంగళవారం భాగం 3)

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: అహ్మదియ్యా ముసల్మానులమైన మేము ప్రతి మతం దేవుని నుండి అవతరించిందని విశ్వసించుతాము. అందుకే అన్ని మతాల వారిని మేము గౌరవిస్తాము. అంతేగాకా ప్రతి మతం వారు తమ మతం యొక్క ప్రాధమిక అంశాలను ఆధారముగా చేసుకొని అందుకు అనుగుణముగా కొనసాగుతుండాలని కూడ మేము ఆకాంక్షిస్తున్నాము. నేను ముందుగా తెల్పినట్లుగా ఇన్షా అల్లాహ్ ఈ మస్జిద్ నిర్మాణం పూర్తి అయ్యేలోగా మనం ఇంకా ఎక్కువగా పరస్పరం ప్రేమానురాగాలతో , సోదరభావంతో వ్యవహరించుకోవడాన్ని చూస్తుంటామని నేను విశ్వసించుతున్నాను. అంతేగాకా ఈ పరంపర ఇక ముందుకూడ కొనసాగుతూనే ఉంటుంది. నేనుమరల మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

ఈ రిసెప్షన్ కార్యక్రమము 7 గంటల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ గారు సిటీ హాల్ నుండి బయటికి వచ్చారు. మేయర్ గారు హుజూర్ అన్వర్ ను వాహనం వరకు తీసుకవచ్చి వీడ్కోలు పలికారు.

హుజూర్ అన్వర్ మస్జిద్ బైతుర్రహీంకు చేరుకున్నారు:

హుజూర్ అన్వర్ అక్కడి నుండి మస్జిద్ బైతుర్రహీంకు బయలు దేరినారు. ఈ మస్జిద్ నగరానికి రెండవ భాగంలో 5 కిలో మీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడి నుండి పోలీస్ వాహనాలు బృందానికి రక్షణ కల్పించాయి. వివిధ నలువీధుల వద్ద, మార్గల వద్ద ముందు నుండే పోలీస్ వాహనాలు మోటర్ సైకిళ్ళు ఇతర మార్గాలను మూసి వేశాయి. అలా 5 నిమిషాల ప్రయాణం తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ బైతుర్రహీం నేవైడ్‌కు చేరుకున్నారు.

ప్రాంతీయ జమాఅత్‌కు చెందిన పురుషులు, స్త్రీలు పిల్లలు మధ్యాహ్నం నుండే తమ ప్రియతమ ఖలీఫా రాక కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. నేడు వారి కోసం సంతోషకరమైన మరియు ఆనందభరితమైన రోజు. వారి నగరానికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన అడుగులు మొదటి సారిగా పడ్డాయి. ప్రతి ఒక్కరికి తట్టుకోలేని ఆనందం. పిల్లలు రంగు రంగుల అందరమైన వస్త్రాలను ధరించి వచ్చారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి వాహనం అక్కడికి చేరుకోగానే జమాఅత్ సభ్యులు ఎంతో ఆనందంతో గట్టిగా నినాదాలు చేశారు. మహిళలు తమ చేతులతో సలాంలు తెల్పుతూ హుజూర్ అన్వర్‌ను చూసే భాగ్యాన్ని పొందారు. బాలబాలికలు బృందాలుగా ఏర్పడి స్వాగతానికి చెందిన పద్యాలు పాడారు. నలువైపుల నుండి స్వాగతం, సుస్వాగతం అనే పలుకులు వినిపించ సాగాయి.

ప్రాంతీయ జమాఅత్ సదర్ సాఅదత్ అహ్మద్ ఖాన్ గారు రీజనల్ ముబల్లిఘ్ సిల్‌సిలా సయ్యద్ హసన్ తాహిర్ బుఖారి గారు, రీజనల్ అమీర్ నాసిర్ బషీర్ గారు, మస్జిద్ నిర్మాణ పర్యవేక్షకులు అబ్దుర్రహ్మాన్ ఖాన్ గారు హుజూర్ అన్వర్‌ను స్వాగతించారు. కరాచలనం చేశారు.

సిటి మేయర్ మిస్టర్ రేనియల్ కిల్జేన్ గారు మరియు జిల్లా మేయర్ మిస్టర్ హోహన్ గారు కూడ హుజూర్ అన్వర్ గారితో చేతులు కలిపే భాగ్యాన్ని పొందారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ బయట ఉన్నటు వంటి గోడకు అమర్చిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆపై దుఆ చేయించారు.

| అహాదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ లోపలికి చేరుకొని నమాజ్‌లను కలిపి చదివించారు. అలా మస్జిద్ యొక్క ప్రారంభోత్సవం జరిగింది.

మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమం వలన పురుషులకు మరియు స్త్రీలకు వేరు వేరుగా ప్రాంగణాలను ఏర్పాట్లు చేశారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కరుణాతత్వంతో కొంత సమయం స్త్రీల ప్రాంగణలోకి వెళ్ళారు. అక్కడ స్త్రీలు తమ ప్రియతమ ఖలీఫాను సమీపం నుండి చూచు భాగ్యాన్ని పొందారు. బాలికలు దుఆలతో కూడిన పద్యాలను, స్వాగతించు పద్యాలను చదివి వినిపించారు. తమ ప్రియమైన ఖలీఫాకు స్వాగతం పలికారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు పిల్లలకు చాక్లెట్స్ పంచి పెట్టారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు పురుషుల ప్రాంగణంలోకి వచ్చారు. అక్కడ 7:45 నిమిషాలకు ప్రారంభోత్సవ కార్యక్రమము ఖుర్ఆన్ మజీద్ పఠనంతో ప్రారంభమైనది. గౌ॥ లబీబ్ మహ్మూద్ గారు పఠనం చేయగా, ఆయా సూక్తుల జర్మనీ అనువాదంను గౌ॥ వాసిబ్ గారు చదివి వినిపించారు. ఆ తరువాత ఉర్దూ అనువాదం ను గౌ॥ వజాఅత్ అహ్మద్ గారు వినిపించారు.

జర్మనీ అమీర్ గారి పరిచయ ప్రసంగం:-

గౌ॥ జర్మనీ అమీర్ గారు అక్కడి పరిస్థితులను పరిసరాలను గూర్చి పరిచయం చేస్తూ తమ ప్రసంగంలో ఇలా తెలిపారు: నోవేడ్ అనబడే ఈ నగరం 18 వ శతాబ్ధం వరకు ఒక గ్రామము గానే ఉండేది. ఆ తరువాత నుండి నెమ్మది నెమ్మదిగా అభివృద్ధి చెందుతూ వృత్తుల పరంగా ఒక ప్రత్యేక స్థానమును సంతరించుకున్నది. ఈ నగరపు జనాబా 65వేల వరకు చేరుకున్నది.

ఈ నగరంలో అహ్మదియ్య జమాఅత్ 1985లో ప్రారంభమైనది. ఆ సమయంలో కేవలం 17 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. అప్పట్లో అఫ్జాల్ అహ్మద్ ఆబిద్ గారు ఈ జమాఅత్‌కు సదర్‌గా, మరియు ఖైసర ఆబిద్ సాహెబా గారు సదర్ లజ్నా ఇమా అల్లాహ్‌గా కొనసాగారు. జమాఅత్ నెమ్మది నెమ్మదిగా పెరుగుతూ నేడు ఈ నగరంలో జమాఅత్ సభ్యుల సంఖ్య 160 వరకు చేరుకున్నది. పైగా ఇక్కడి అహ్మదీయులందరు జర్మనీ జాతీయతను పుచ్చుకున్నారు.

ఈ నగర మేయర్‌కు ఈ నగరంలో మస్జిద్ నిర్మించుటకు తగిన ప్రణాళికను చూపించి అనుమతిని కోరగా మేయర్ గారు మాకు అనుమతిని ఇవ్వడమే గాకుండా అన్ని రకాలుగా మాకు సహాయాన్ని కూడ అందించారు.

జూన్ 2007లో నిర్మాణశాఖ వారి నుండి మస్జిద్ నిర్మాణం కోసం అనుమతి లభించగా మూడు నెలలలోపే నగర కౌన్సిల్‌కు నగర ప్రజల నుండి మస్జిద్ నిర్మాణ విషయంలో ఫిర్యాదులు అందాయి. అందుకు జమాఅత్ వివిధ ప్రాంతాలలో అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించింది. ఆయా కార్యక్రమాలలో ప్రజలను ఆహ్వానించింది. ప్రజలలో ఉన్నటు వంటి భయాందోళనలను , అపోహలను దూరం చేయుటకు ప్రయత్నించింది. కొన్ని రోజులలోనే వారికి మస్జిద్ నిర్మాణం పట్ల భయం లేదని, కాని వార్త పత్రికలలో మరియు టీవి చానల్‌లలో ప్రసారం, ప్రచురించబడే ఇస్లామీయ చిత్రీకరణ వలన మరియు కొందరు ముసల్మానులు చేపట్టుతున్న ఉగ్ర కార్యక్రమాల వలన ఆందోళన చెందుతున్నారని తెలిసింది. వెంటనే జమాఅత్ తమ కార్యక్రమాల ద్వారా ఆ భయాన్ని దూరం చేయుటకు ప్రయత్నించింది. ప్రతి కార్యక్రమానికి మీడియా వారిని కూడ ఆహ్వానించాము. ఈ క్రమంలో మీడియా వారు కూడ సహకరించారు.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ఈ విధముగా ఈ కార్యక్రమాల ద్వారా ప్రాంతీయ ప్రజలకు ఇస్లామీయ బోధనలను గూర్చి తెలియజేయడం జరిగింది. ఇలా ఈ మస్జిద్ నిర్మాణం కోసం చాలా రోజుల వరకు శ్రమించడం జరిగింది.

మస్జిద్ బైతుర్రహీం యొక్క శంకుస్థాపన 7వ తేది నవంబర్ 2009లో చేయడం జరిగింది. ఈ మస్జిద్ యొక్క పూర్తి వైశాల్యం 3654 చదరపు మీటర్లు ఉంటుంది. ఈ ప్రాంతాన్ని ఒక లక్ష ఇరవై వేల యూరోలకు కొనుగోలు చేయడమైనది. కాని నిర్మాణం జరిగిన ప్రాంతం మాత్రం కేవలం 371 చదరపు మీటర్లు మాత్రమే. మస్జిద్ నిర్మాణం కోసం 5లక్షల యూరోలు ఖర్చు చేయడమైనది. మీనార్ 10 మీటర్ల ఎత్తులో ఉన్నది. గోపురం 5 మీటర్ల వైశాల్యంలో ఉన్నది.

మస్జిద్ యొక్క రెండు ప్రాంగణాలలో 231 మంది నమాజ్ సల్పవచ్చును. మస్జిద్‌కు తోడుగా ఒక కార్యాలయం, వంటగది, రెండు మరో గదులు, ఒక అతిథి గృహాన్ని నిర్మించడం జరిగింది.

నేవోడ్ నగరపు లార్డ్ మేయర్ గారి ప్రసంగం:

జర్మనీ అమీర్ గారి పరిచయ ప్రసంగం తరువాత నేవోడ్ నగరు లార్డ్ మేయర్ మిష్టర్ నిక్లోస్ రోత్ గారు తమ ప్రసంగాన్ని ప్రారంభించారు. గౌరవనీయులైన ఖలీఫతుల్ మసీహ్! గౌరవనీయులైన సభ్యులు సభ్యురాల్లు! ఈ రోజు నేను మీకు మస్జిద్ ప్రారంభోత్సవ శుభాకాంక్షాలను తెల్పడానికి ఇక్కడికి వచ్చాను. మస్జిద్ దేవుని ఇల్లు. నేడు ఈ ఇంటిని మీరు ప్రారంభిస్తున్నారు. మన చరిత్రలో మొదటి నుండిధార్మిక స్వాతంత్ర్యం కొనసాగుతూనే వస్తుంది. ఈ మత స్వాతంత్ర్యమే మన నగరాన్ని ఎంతగానో శోభింపజేస్తుంది.

గత 300ల సంవత్సరాల నుండి మన ఈ నగరంలో క్రైస్తవులు, యూదులు, ముసల్మానులు చాలా పెద్ద సంఖ్యలో నివాసం ఉంటున్నారు. బహుశా ఇతర నగరాలలో కూడ ఇంత పెద్ద సంఖ్యలో లేరనిపిస్తుంది. మనమందరం పరస్పరం కలిసి మెలసి ప్రేమతో, సోదరభావంతో ఇక్కడ ఉంటున్నాము. ఇలాంటి ప్రేమ, సోదరభావపు భావాలను ఇలాగే కొనసాగించాలని మనం మన వారసులకు కూడ తెలపాలి.

గౌ॥ ఖలీఫా గారు! మీ రాక వలన మేము చాలా సంతోషంగా ఉన్నాము. మీరు మా నగరానికి వచ్చారు. మాలో ఒకరిగా ఉన్నారు. దేవుని గృహాన్ని మీరు నిర్మింపజేశారు. మనమందరం పూర్తి స్వేచ్ఛతో మన మన మత విశ్వాసాలపై ఆచరించుకోవచ్చును.

మేయర్ గారు మరల ఇలా తెలిపారు: ఈ నగరపు ప్రార్థన మందిరాలన్నిము ప్రజల ముందే నిర్మించబడాలనేది ఈ నగర స్థాపకుని ఆకాంక్ష. నేడు మనమందరం, నేను మరియు నాతో కలిసి పనిచేయువారు, మైగ్రేషన్ శాఖకు సంబంధించిన అధికారులు ఈ మస్జిద్ నిర్మాణం పట్ల హర్షాన్ని వ్యక్తపరుస్తున్నాము. మీరు మా నగరంలో మీ మస్జిద్ నిర్మాణంను పూర్తి చేశారని మేము ఎంతో గర్వమముగా చెప్పుకుంటున్నాము. మేయర్ గారు మరల ఇలా తెలిపారు: మస్జిద్ నిర్మాణ విషయంలో ఆలస్యమైనందుకు నేను క్షమాపణలు కోరుచున్నాను. కాని ఈ రోజు వాతవరణం చాలా బాగుంది. మస్జిద్‌పై కాంతులు విరజల్లుచున్నాయి కావున సంతోషంగా ఉంది. మీరు ఈ మస్జిద్‌లో శాంతిని పొందెదరు. అహ్మదియ్య జమాఅత్ ఈ నగరానికి చాలా సేవ చేసింది. జమాఅత్ ఈ నగరంలో ప్రధాన భాగమైంది. మీరు ఇలాగే అభివృద్ధి చెందుతూ ఉండాలి.

మేయర్ ప్రసంగం తరువాత 8:05 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రసంగించారు.

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

మస్జిద్ బైతుర్రహీం ప్రారంభోత్సవ సందర్భమును ఉద్దేశించి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం:


తష్షహుద్, తవూజ్, తస్మియా పఠనాంతరం హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:

అల్లాహ్ తాలా యొక్క అసంఖ్యాకమైన కరుణ మరయు ఉపకారాల వలన నేడు మనం ఈ నగరంలో మస్జిద్‌ను నిర్మించుకునే భాగ్యాన్ని పొందాము. అహ్మదియ్య జమాఅత్ ఎక్కడ మస్జిద్‌ను నిర్మించినా కూడ అక్కడ అమీర్ సాహెబ్ తెల్పినట్లుగా జమాఅత్ యొక్క పరిచయం ఇంకా ఎక్కువగా వ్యాపిస్తుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: ఇక్కడ ఉన్నటు వంటి అహ్మదియ్య జమాఅత్ సభ్యులలో అధికులు పాకిస్తాన్ నుండి వచ్చినవారే. మీరు ప్రస్థానం చేసి ఇక్కడికి వచ్చారు. ఈ దేశ రాజ్యాంగం ప్రకారం ఇక్కడ మత స్వాతంత్ర్యం ఉన్నదని అమీర్ సాహెబ్ గారు తెలిపారు. ప్రపంచపు దేశాలలో ప్రత్యేకించి యునేటైడ్ నేషన్ చార్టర్‌లో భాగస్వాములైన లేదా ఆర్గనైజేషన్‌లో భాగస్వాములైన, సభ్యత్వం తీసుకున్న దేశాలన్నింటిలోను ఈ మత స్వాతంత్ర్యం ఉన్నది. కాని, కొన్ని దేశాల రాజ్యాంగంలో మత స్వాతంత్ర్యం ఉన్నదని ఉన్నప్పటికి కూడ ఆయా దేశాలలో మత స్వాతంత్ర్యం అనేది కనిపించదు. అహ్మదీయుల విషయానికి వచ్చినచో వారికి వారి దేశంలో, వారు జన్మించిన ప్రాంతంలో వారికి మత స్వాతంత్ర్యం లేదు. అందుకే వారు వలస చెంది ఇక్కడికి వచ్చారు. అక్కడి రాజ్యాంగం కూడ ఈ వాక్కునే పలుకుతుంది. కావున కేవలం రాజ్యాంగం ప్రకారం మత స్వాతంత్ర్యం ఉన్నదని చెప్పుకోవడం గొప్ప విషయం కాదు. ఆ రాజ్యాంగాన్ని అమలు చేయడం, లేదా చట్టం ద్వారా అమలు జరిపించడం కాదు. ప్రజల మనస్సులో కూడ మన దేశ రాజ్యాంగం తెల్పినట్లుగా మనం అందుకు అనుగుణముగా జీవించాలనే ఆలోచనలను నాటుకపోయేలా చూడాలి. పరస్పరం మంచిగా వ్యవహరించుకోవాలి. మనం మత సామరస్యతను స్థాపించాలి. మీలో మత సామరస్యత ఉండాలని, మత పరమైన విషయాలలో ఒకరు మరొకరిని అర్థం చేసుకోవాలని, ప్రతి మతం ఇతర మతాన్ని గౌరవించాలని ఒకవేళ చట్టం చెబుతున్నచో, రాజ్యాంగం చెబుతున్నచో దానిని చూసి పరిహసించకూడదు, దానిపై ఆరోపణలు చేయకూడదు. అన్యమత స్థాపకులను గౌరవించాలి. ఇవన్నియు రాజ్యాంగం ద్వారా జనించవు. ప్రజల మనోభావాలు, ఆలోచనలను బట్టి జనిస్తుంటాయి. అప్పుడే ప్రజలు తమ దేశ రాజ్యాంగాన్ని ఆచరించగలరు. వారి ఆచరణలు నిదర్శనంగా నిలుస్తాయి. అనగా ఈ రాజ్యాంగాన్ని తయారు చేయువారు ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షాల మేరకు రాజ్యాంగాన్ని తయారు చేశారని చెప్పుకోవడం జరుగుతుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: నేను ముందుగా తెల్పినట్లుగా ఇక్కడికి కూడ అహ్మదీయులు వచ్చారు. వలస ద్వారా ఇక్కడికి వచ్చారు. వారికి వారి దేశంలో మత స్వాతంత్ర్యం లేనందుకే ఇక్కడి వచ్చారు. వారు చాలా సమస్యలను ఎదుర్కొన్నారు, కష్టాలను భరించారు, కొందరు దౌర్జన్యాని కూడ భరించారు. అందుకే వారు తమ దేశాన్ని వీడి ఇతర దేశాలకు వలసలు వెళ్ళుచున్నారు. ఆయా దేశాలలో జర్మనీ కూడ ఒకటి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇక్కడి (జర్మనీ)కి వచ్చిన వారిని జర్మనీ దేశం, జర్మనీ చట్టం, జర్మనీ ప్రభుత్వం స్వీకరించింది. ఇక్కడ నివాసం ఉండేందుకు వారికి అనుమతి నిచ్చింది. ఒక విధముగా చెప్పదలచినచో మత స్వాతంత్ర్యంగా ఉండడానికి అనుమతినిచ్చింది. ఇష్టానుసారంగా తమ మత ఆచార వ్యవహారాలను ఆచరించుకొనుటకు అనుమతినిచ్చింది. కావున ఇక్కడికి వచ్చిన ప్రతి అహ్మదీయుడు ఎంతో కృతజ్ఞతతో ఉండాలి. ఈ జాతి వారికి కృతజ్ఞులమని కేవలం మాటల ద్వారనే కాకుండా తమ ఆచరణల ద్వారా కూడ చూపాలి. ఇక్కడికి వచ్చిన వారు ఏదేని దౌర్జన్యం చేయడం వలన తమ దేశం నుండి వెలివేయబడలేదు. వీరు పీడించబడినందులకే ఇక్కడికి వచ్చారు. మత పరమైన స్వేచ్ఛను పొందడానికి ఇక్కడికి వచ్చారు. కావున ఈ విషయంలో మనం ఈ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపడంతో పాటు అన్ని విధాలుగా మనం ఈ దేశ చట్టాలను పాటించాలనే విషయాన్ని, ఈ దేశానికి విధేయుడై ఉండాలనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. వలస ద్వారా ఇక్కడికి వచ్చినటు వంటి ప్రతి అహ్మదీయుడు ఈ భావాలను తనలో కదలాడించుకుంటూ ఆయా భావాలను ఈ ప్రజల ముందు కూడ వ్యక్తమవునట్లుగా నడుచుకోవాలి. ఇలా వ్యవహరించినప్పుడే పరస్పర సంబంధాలు, ఒకరి మనోభావాలను మరొకరు గుర్తుంచుకోవడం వలనే సామరస్యత ఏర్పడుతుంది. దీనినే నేడు ఇంటిగ్రేషన్ అంటారు. ఈ భావాలు మీలో పెరిగినట్లుగానే ఇక్కడి ప్రాంతీయులలో కూడ పెరుగును. అనగా వీరు అన్యజాతుల వారైనను, అన్యజాతుల వలే లేరు అనే భావన కల్గును. అంతేగాకుండా మా దేశానికి వచ్చిన తరువాత మేమందరం జర్మనీ దేశీయులమే అనే విధముగా కలిసి మెలసి ఉన్నాము అనే ఆలోచనల రావాలి. వాస్తవానికి కూడ ఒక అహ్మదీయ ముసల్మానుడి బాధ్యత ఏమిటనగా, అతడు ఏ దేశంలో ఉన్నాకూడ ఆ దేశీయుడిగా, ఆ జాతీయుడిగా, ఆ దేశ విధేయుడిగానే ఉండాలి.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: ఇస్లాం స్థాపకులు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అంతిమ దైవ గ్రంథము అవతరించింది. వారి ధర్మశాస్త్రము సంపూర్ణమైనది. వారు (స) మనకు, ప్రతి ముసల్మానుడికి, నిజమైన ముసల్మానుడికి నేర్పిన పాఠమేమనగా, మీరు ఏ దేశంలో ఉన్నాకూడ ఆ దేశం పట్ల అభిమానంను కల్గియుండాలి. అది కూడ విశ్వాస భాగమే. కావున అహ్మదీయులు కేవలం నగర హక్కుల కోసం, లేదా ప్రాపంచికత కోసం, లేదా పరస్పరం సంబంధాల కోసం, మంచి గుణగణాల కోసం మాత్రమే మరొకరితో అనుబంధాన్ని పెంచుకోడు. లేదా దేశానికి విధేయుడు కాదు. దేశం పట్ల గల విధేయత అతని విశ్వాసపు భాగం. ఒకవేళ దేశ విధేయుడు కానిచో అతని విశ్వాసం బలహీనంగా ఉన్నదని అర్థం. ఈ విషయాన్ని ఇక్కడ ఉన్నటు వంటి ప్రతి అహ్మదీయుడు అర్థం చేసుకోవాలి. ఇక్కడ ఉన్నటు వంటి ప్రతి అహ్మదీయుడు మేము ఈ దేశం పట్ల విధేయతను చూపినప్పుడే మా విశ్వాసం సంపూర్ణ మవుతుందనే వాస్తవాన్ని అర్థం చేసుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. కావున ఇక్కడి వచ్చిన ఏ అహ్మదీయుడైన, తమ జాతిలో అంతర్లీణం చేసుకున్న ఏ వ్యక్తి అయినా, ఇక్కడి జాతీయతను పొందిన ఏ వ్యక్తి అయినా, జాతీయత లభించిన లేదా ఒక అనుమతి లభించిన ఇకపై అతని బాధ్యత ఏమిటనగా, పూర్తి విధేయతతో ఈ దేశాభివృద్ధికోసం పాటు పడాలి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఇక్కడ ఉన్నటు వంటి అనేక మంది అహ్మదీయులు కృషి చేస్తున్నారు కూడ. మేము ఈ దేశానికి కృతజ్ఞులమై ఉండాలనే ఒక స్వచ్ఛమైన ఆకాంక్షతో కృషి చేస్తున్నారు. కాని ఈ కృషిని మిగిలిన ప్రాంతాలలో విస్తరింపజేయవలసిన బాధ్యత కూడ ప్రతి అహ్మదీయుడిపై ఉన్నది. అందుకే ప్రతి అహ్మదీయుడు ఇటు వైపు శ్రద్ధను కనబర్చాలి. మస్జిద్ నిర్మాణం పూర్తి అయినా తరువాత ప్రపంచీకుల దృష్టి ఇటువైపు ఇంకా ఎక్కువగా ఉంటుంది. అందుకే ఈ మస్జిద్‌ను చూడడానికి ప్రజలు వచ్చినప్పుడు, పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వచ్చినప్పుడు, ఇతర ప్రాంతాల నుండి బృందాలు వచ్చినప్పుడు, కార్యక్రమాలు జరుగుచున్నప్పుడు (8వ పేజిలో చదవండి)




J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

ప్రశ్న: ఒక అహ్మది వఖ్ఫే నౌ విద్యార్థి జమాఅత్‌కు ఏ విధముగా ప్రయోజనం చేకూర్చగలడు?. (ఒక యువ వఖ్ఫే నౌ ప్రశ్నించెను.)

సమాధానం: వౌఖ్ఫే నౌ అనగా మీరు జన్మించక ముందే మీ తల్లిదండ్రులు మిమ్ము జమాఅత్‌కు అంకితం చేసారు. మీ జననం కన్న ముందే నాకు పుట్టబోయే సంతానాన్ని ధార్మిక సేవకు అంకితం చేయుదునని మీ తల్లి తమ సమ్మతిని తెల్పుచు దుఆ చేసినది. ధార్మిక సేవ ఏవిధముగా చేయవచ్చును? అనునది నేటి ప్రశ్న. ధర్మము అంటే ఏమిటో మనకు తెలిసినప్పుడే మనము ధార్మిక సేవ చేయగలము. మనము ఎవరము?. మనము ముసల్మాము. ముసల్మానులకు ధార్మిక మార్గదర్శకం ఎక్కడ దొరకుతుంది?. పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా దొరుకుతుంది. అన్నింటికన్న ముందు వఖ్ఫే నౌ బాలబాలికలకు దేవుడే ఒక్కడే అనే విషయం తెలియాలి. అతడు సర్వ శక్తిమంతుడు. అతనినే ఆరాధించమని మనలను ఆదేశించెను. అందుకే వఖ్ఫే నౌ విద్యార్థులు క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పవలెను. అల్లాహ్ తాలా నమాజ్‌లు సల్పమని, అతనినే విశ్వసించవలెనని ఆదేశించినాడు. అందుకే నమాజ్‌లు సల్పుచూ నమాజ్‌ల హక్కులను చెల్లించవలెను. ఒకవేళ నవాఫిల్ చదువే అవకాశం లభించినచో నవాఫిల్‌ను కూడ సలుపవలెను. ఓ అల్లాహ్! మాపై నీ ప్రేమాభిమానాలను కురిపించుము. మరియు నీ ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొను భాగ్యమును మాకు ప్రసాదించుమని అల్లాహ్ తాలాతో దుఆ చేయువలెను. అల్లావ్ తాలా ఆదేశానుసారం నడుచుకోవడమనగా ఏమిటి?. పవిత్ర ఖుర్‌ఆన్ మనకు మార్గదర్శకం. అందులో అనేక ఆదేశాలు గలవు. అల్లాహ్ తాలాను ఆరాధించడమే గాకా మానవ సేవా కార్యక్రమాలు చేయుచూ జీవితం కొనసాగించాలి. అబద్ధము ఆడకూడదు. న్యాయబద్ధముగా నడుచుకోవాలి. న్యాయబద్ధత కూడ ఎంతగా పాటించ వలెననగా ఒకరి పక్షములో న్యాయబద్ధతతో కూడిన సాక్ష్యము ఇవ్వదలచి వచ్చినచో ధైర్యముగా సాక్ష్యమివ్వవలెను.

ఒకవేళ మీ సోదరుడుగాని, మీ సమీప బందువు గాని ఏదేని తప్పుచేసినప్పుడు, ఆ సమయంలో నీవు కూడ అక్కడే ఉన్నచో, జరిగిన సంఘటనను గూర్చి ప్రశ్నించినప్పుడు, అతడు నీ బందువని లేదా సోదరుడని భావించి నాకు ఏమి తెలియదని తెల్పినచో అది తప్పుడు చర్య అనబడుతుంది. లేదా ఆ ఘటణను గూర్చి నీవే అనవసరముగా ఎవరు ప్రశ్నించకున్న ప్రచారం చేసినచో అది కూడ పొరపాటు గానే భావించబడుతుంది. ఒకవేళ నిన్ను సాక్ష్యం కోసం పిలిచినప్పుడు అక్కడ సత్యమును తెల్పుమును. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఇంకా అనేక ఇతర ఆదేశాలు కూడ ఇవ్వడం జరిగింది. వఖ్ఫే నౌ అనునది కేవలం ఒక టైటిల్ కాదు. ధార్మిక సేవ చేయాలనే ఒక కుతూహలం కూడ ఉండాలి. మీరు చదువే చదువు వలన జమాఅత్‌కు ప్రయోజనం చేకూరే అవకాశం ఎదురైనప్పుడు మీ వఖ్ఫ్‌ను కాపాడుకుంటూ జమాఅత్‌కు సేవలందించమని మిమ్ము పిలువడం జరుగుతుంది. ఒకవేళ అవసరం లేనిచో ప్రస్తుతం మీరు మీ పని చేసుకొండని అనుమతినివ్వడం జరుగుతుంది. కాని అట్టి పరిస్థితులలో కూడ ఒక వఖ్ఫే నౌ యువకుడు తన ప్రథమ కర్తవ్యము ధార్మికసేవచేయడమేనని భావించుకోవాలి. అందుకోసం అతడు అన్ని చోట్ల తన సత్ప్రవర్తనను ప్రదర్శించాలి. అతడు తన ధార్మిక బోధనల కనుగుణముగా జీవితంను కొనసాగించాలి. ఆ తరువాత మరొక వఖ్ఫే నౌ విద్యార్థి ఈ విధముగా ప్రశ్నించెను.

ప్రశ్న: ఇషా నమాజ్‌లో ఒకవేళ మూడు రకాతులు పూర్తి అయి కేవలం చివరి రకాతు దొరకినచో ఆ మూడు రకాతులను చదువుటకు రెండు విధానాలు గలవు, ఒకటి: మొదటి రకాతులో నిలబడాలి, రెండవ రకాతులో కూర్చోవాలి, మూడవ రకాతుల్ సలాం తిప్పాలి.

సమాధానం: అందుకు హుజూర్ అన్వర్ గారు ఆ విద్యార్థితో నీవే ప్రశ్నించి, నీవే సమాధానం చెప్పుచున్నావు. ఒకవేళ నీకు మూడు రకాతులు చేజారి పోయినచో, ముందుగా మొదటి రకాతులో నిలబడి సూరయే ఫాతిహా పఠించుము, ఆ తరువాత ఏదేని సూరాను చదువుము, ఆ తరువాత కూర్చొనుము. ఆ తరువాత నిలబడి మిగితా రెండు రకాతులు పూర్తి చేయుము. ఆ తరువాత సలాం తిప్పుము.

ప్రశ్న : రాబోవు కాలంలో అహ్మదీయులు ప్రధానమంత్రులు అయినచో వారి రాజకీయ వ్యవహారములో ఖిలాఫత్ పాత్ర ఎంత వరకు ఉంటుంది.?

సమాధానం: అనేక జాతుల వారు ఇస్లాం ధర్మమును స్వీకరించినప్పుడు కొందరు ఆఫ్రికన్లు, మరి కొందరు యురోపియన్లు మరి కొందరు ఆసియా ఖండాలకు చెందిన వివిధ దేశీయులై యుండవచ్చును. వారి రాచరిక వ్యవస్థ విషయంలో మాత్రం వారు తమ కార్యకలాపాలు కొనసాగించెదరు. కాని ధార్మిక విషయంలో మార్గదర్శకం పొందుటకు మాత్రం వారు ఖిలాఫత్ వ్యవస్థతో మార్గదర్శనం పొందెదరు. ఈ విషయంను గూర్చి కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఆదేశాలు గలవు. ఈ ఇలాంటి ఒక రోజు తప్పక వచ్చునని అల్లాహ్ తాలాకు కూడ తెలుసు. అందుకోసమే అల్లాహ్ తాలా న్యాయబద్ధముగా పరిపాలన సాగించమని తమపై ప్రజలు పెట్టుకున్న విశ్వాసాన్ని నెలబెట్టుకొనుమని రాజకీయ పాలను గూర్చి కూడ మార్గదర్శకం చేసినాడు. ఒకవేళ ఒక రాజ్యం మరో రాజ్యంపై దౌర్జన్యము చేసినచో, ఒక అహ్మదియ్య ప్రభుత్వం మరో అహ్మదియ్య ప్రభుత్వంపై దాడిచేసినచో, పైగా నేను ఖిలాఫత్ ఆదేశాలను కూడ పట్టించుకోనని మొండి వైఖరి ప్రదర్శించినచో, ఆ సమయంలో ఇతర ముస్లిం ప్రభుత్వాలు ఏకమై ఆ ప్రభుత్వం చేయుచున్న దౌర్జన్యాలను అరికట్టుటకు ప్రయత్నించాలి. ఒకవేళ ఆ ప్రభుత్వం దౌర్జన్యం నుండి వెనుకకు తగ్గినచో న్యాయ బద్ధముగా వ్యవహరించాలి. ఒక స్థాయి వరకు వారికి ఆధ్యాత్మిక మార్గదర్శకం ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా లభిస్తుంది. మరి కొంత స్థాయి వరకు ఆ ప్రభుత్వాలు పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు అనుగుణముగా వర్తమాన ఖలీఫా గారి ఆదేశాలను శిరసా వహించాలి. ఇతర ప్రభుత్వాలు ఏకమై దౌర్జన్యమును అరికట్టుటకు ప్రయత్నించాలి. ఫలితముగా దౌర్జన్యము చేయు దేశానికి శిక్ష కూడ లభించినట్లు అవుతుంది.

ప్రశ్న: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బరాహీనే అహ్మదియ్యకు చెందిన 50 భాగాలను రచించెదనని ప్రకటణ చేసెను, కాని కేవలం 5 భాగాలే రచించిరని అహ్మదియ్యేతరులు ఆరోపణలు చేస్తుంటారు.

సమాధానం: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి ఆరోపణలకు సమాధానం కూడ ఇచ్చిరి. వారు (అ) మొదటి నాలుగు భాగాలు రచించిన పిదప అల్లాహ్ తాలా పదే పదే వరుసగా వారి(అ)పై నీవే మసీహ్ మౌవూద్ వని సువార్త వాణి అందించెను. ఆ తరువాత వారు (అ) అల్లాహ్ తాలాతో మార్గదర్శకం పొందుచూ సమయాను కూలంముగా అనేక పుస్తకాలను వ్రాసిరి. ఆ తరువాత సమయాను కూలంగా ఇతరులతో సంవాదనలు కొనసాగాయి. అందుకు వారు (అ) ఆ సంవాదనల దృష్ట్యా పుస్తకాలు వ్రాసిరి. ఈ విధముగా వారు 83 నుండి 84 వరకు పుస్తకములు వ్రాసిరి. అరబి మరియు ఉర్దూ భాషలలో కూడ వారు వ్రాసిరి. బరహీనే అహ్మదియ్య నాలుగు భాగాలను వారు 1881 నుండి సుమారు మూడు, నాలుగు సంవత్సరాల వ్యవధిలో వ్రాసిరి. వారు మసీహ్ మౌవూద్ గా ప్రకటణ చేయని కాలంలో మరి కొన్ని భాగాలు వ్రాసెదనని ప్రకటించిరి. అప్పటి వరకు అల్లాహ్ వారి (అ) కి మసీహ్ మౌవూద్ స్థాయిని కల్పించలేదు. కాని మసీహ్ మౌవూద్ స్థాయి వారికి అల్లాహ్ తాలా కల్పించినప్పుడు అల్లాహ్ తాలాయే స్వయముగా వారి (అ) కి మార్గదర్శనం చేస్తూ ఫలాన అంశంపై పుస్తకము వ్రాయమని సూచించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి: నా దృష్టిలో నేను ఏయే అంశాలపై పుస్తకాలు వ్రాయదలచుకున్నానో ఆయా అంశాలన్నియు ఈ నాలుగు భాగాలలోనే సంక్షిప్తముగా పొందుపర్చబడినవి. ఆ తరువాత 1905వ సం॥లో బరహీనే అహ్మదియ్య 5 భాగం వ్రాయబడినది. ఈ విషయమును వారు (అ) మరల ప్రస్తావిస్తూ ఈ విధముగా తెల్పిరి: నేను వ్రాసిన అంశాలు ఎంత గొప్ప అంశాలనగా వాటిని విపులికరించి వ్రాసినచో ఒక భాగంలోని అంశాలను 10 పుస్తకాలుగా వ్రాయవచ్చును. కావున అంశాల వారిగా చూసినచో ఈ 5 భాగాలే 50 భాగాలకు సమానం అని తెలుపుచున్నాను. ఈ పుస్తక రచనలలో గల అంతర్యమేమనగా క్రైస్తవ ధర్మమునకు దీటుగా ఇస్లాం ఘనతను ప్రపంచానికి తెలియజేయడమే. కావున ఆ లక్ష్యమును వారు తమ ఇతర రచనల ద్వారా, కర పత్రముల ద్వారా పూర్తి చేసిరి. తెలియ పర్చవలసిన అంశాలను వారు తెలియ పర్చిరి. 50కి బదులు 85 వరకు పుస్తకాలు వ్రాసిరి. ఇస్లాంకు అనుకూలము గా వ్రాయవలసిన అంశాలను వారు(అ) వాసిరి.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian **బదర్** తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, **Vol. 7. Thursday, 11 AUG 2022 Issue No. 32.**

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)**

అలాంటప్పుడు అవి 5 అయినా లేక 50 అయినా నష్టము ఏమి ఉంది. అంశాలు అన్ని వ్రాసారా? లేదా? అనేది ప్రశ్న, కాని వారు అన్ని అంశాలను వాటిలోనే పొందుపర్చిరి.

ప్రశ్న: నమాజ్ సల్పుచున్నప్పుడు అప్పుడప్పుడు ఏకాగ్రత తప్పుకుంటుంది.

సమాధానం: ఒకవేళ నీ ఏకాగ్రత అప్పుడప్పుడే తప్పుచున్నచో నీవు చాలా ఉత్తముడవు, మాషా అల్లాహ్!. ఇందుకు చింతించవలసిన అవసరం ఏమియు లేదు?. కాని నీవు నమాజ్ కోసం నిలబడినప్పుడల్లా టి.విలో ఫలానా ప్రోగ్రాం వస్తుంది, నేను వెళ్లి చూడాలి, గత భాగంలో ఎంత వరకు వచ్చింది. లేదా కంప్యూటర్ ద్వారా నేను ఫలాన పని చేయవలసి యుండెను. లేదా అనవసరపు ఆలోచనలు వచ్చినచో ఇది మంచి పద్ధతి కాదు. కాని అప్పుడప్పుడు ఇలాంటి ఆలోచనలు వచ్చినచో అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక మార్గంను చూపిరి. నమాజ్ సల్పుచున్నప్పుడు నీ నమాజ్‌కు ఎక్కడైతే భంగం కల్గినదో రుకూలోకి వెళ్లనిచో మరల అక్కడి నుండే ప్రారంభించుము. నీకు ఎక్కడైతే ఏకాగ్రత తప్పినదని తెలిసినదో అప్పుడే అవూజ్ బిల్లాహి మినష్షయితాన్ నిర్రజీం. అని చదువి, ఆ తరువాత పున: ప్రారంభించుము. పదే పదే ఈ దుఆను పఠించుము. ఒకవేళ రుకూలోకి వెళ్లినచో ఏకాగ్రతను క్రేంద్రీకరించుము. అస్తఘ్ ఫిరుల్లాహ్‌ను పఠించి చెడుఆలోచనల నుండి దూర ముండుము. ఆలోచనలు వస్తుంటాయి. కాని ఇదే అసలైన ధర్మ యుద్ధం. నమాజ్‌ను స్థిరపర్చుమనే ఆదేశంను అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఆదేశించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: నమాజ్‌ను స్థిరపర్చుము అనే ఆదేశం ద్వారా తెలియునదేమనగా నమాజ్ సల్పునప్పుడు పదే పదే ఆలోచనలు వచ్చును. ఆలోచనలు ఎప్పుడు వచ్చిన కూడ ఆ ఆలోచనలను వీడి నమాజ్ వైపు శ్రద్ధను మరల్చవలెను. ఇది కూడ నమాజ్‌ను స్థిరపర్చుము అనే ఆదేశంలోని ఒక భాగవే. ప్రయత్నించవలెను, మానవుడు నెమ్మది నెమ్మదిగా ప్రయత్నించినప్పుడు అలవాటు పడిపోతుంది. ఆ విధముగా ఆలోచనలు మరెప్పుడు రావు.

ప్రశ్న: మీరు ఘూనా వెళ్లినప్పుడు మీకు ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి?. అక్కడ సరిగా త్రాగాడానికి కూడ నీళ్ళు లభించేవి కావని తెలిసింది. అక్కడి అహ్మదీయుల సంఖ్య ఎంత?.

సమాధానం: నేను జీవితంను అంకితం చేసి వెళ్ళాను, అక్కడ నేను ఏ రోజు ఏ సమస్యను కూడ అంతపెద్దగా భావించలేదు. సాధారణముగా కష్టాలు ఎదురవుతాయి. వాటిని గూర్చి ఆలోచిస్తుంటే కష్టాలుగానే అనిపిస్తాయి. ఒకవేళ మంచి నీరు దొరకనిచో నేను నా మోటర్ సైకిల్‌పై ఒక క్యాన్ తీసుకొని చెరువులోకి వెళ్లి చెరువులోని ఆ కలుషిత నీటినే తీసుకవచ్చి వాటిని శుభ్రపర్చి ఉపయోగించుకునే వారము. కొన్ని సందర్భాలలో అక్కడ పని చేసేవారే వచ్చి నీటిని పోసి వెళ్ళేవారు. ఇలాంటి చిన్న చిన్న సమస్యలు జీవిత సమర్పికులకు ఎదురవుతూనే ఉంటాయి. వీటిని కష్టాలుగా భావించకూడదు. ఇలాంటి వాటిని ఎదుర్కొనుటకు సిద్ధమై వెళ్లవలెను. జీవితంను అంకితం చేసిన తరువాత వీటిని కష్టాలని ఆలోచించుకోకూడదు.

ఘూనాలో సుమారు 10 లక్షల కన్న అధికముగానే అహ్మదీయులు ఉండవచ్చును. నేను 80వ దశకంలో అక్కడ ఉన్నప్పుడు సభలలో, సమావేశాలలో అంతగా పాల్గొనేవారు కాదు. 8 నుండి 10 వేల వరకు పాల్గొనేవారు. 1981లో ప్రభుత్వం చేప్పటిన జనాభ లెక్కల ప్రకారం తమను తాము అహ్మదీయులుగా నమోదు చేసుకున్న వారి సంఖ్య 3 లక్షలుగా పేర్కోనడం జరిగినది. కాని ఇప్పటి వరకు చాలా మంది బైఅత్‌లు చేసినారు. నేను ఒక అంచనా ప్రకారం తెలుపుచున్నాను వాస్తవానికి అంతకు మించే అహ్మదీయులు ఉన్నారు. నేటి రోజులలో వేల సంఖ్యలలో ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నారు. నేటి నుండి 15 సంవత్సరాల క్రితం వరకు చాలా వరకు బైఅత్‌లు అయినాయి. కాని సుదూర ప్రాంతాలలో ఉండడం వలన సంబంధాలు కొనసాగలేక పోయాయి. కొందరు మౌల్వీలు వారిని భయపెట్టి జమాఅత్ నుండి దూరం చేసారు. కాని 2003లో నేను ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత మురబ్బీలతో సమావేశం ఏర్పాటు చేసి గతంలో ఆఫ్రికాలో చేయబడిన బైఅతులను పునరుద్ధరించుటకు ప్రయత్నించుమని ప్రణాళికను సిద్ధము చేసాను. వారిని మరల అహ్మదీయత్ వైపు తీసుక రమ్మని సూచించినాను. అహ్మదియేతరులకు ప్రచారం చేయమని తెల్పినాను. నేడు అతి చిన్న గ్రామాలలో కూడ బైఅత్‌లు చేయుచున్నారు. అచట మస్జిద్‌లు నిర్మించాలనే ప్రయత్నము కూడ చేస్తున్నాము. కొన్ని గ్రామాలు సుదూర ప్రాంతాలలో గలవు. కేవలం సైకిల్ ద్వారా మాత్రమే వెళ్ళే మార్గం ఉంటుంది. ఆ మార్గంలో కేవలం ఒక్కరు మాత్రమే ప్రయాణించగలరు. అక్కడ ఎలాంటి వాహనాలు కూడ ఉండవు. తూర్పు ఆఫ్రికాలో నేను ఉండేవాడిని, అక్కడే మన స్కూల్ గలదు. కాని అహ్మదీయులు ఎవ్వరు అక్కడ ఉండేవారు కాదు. నేను ఒక్కడినే అక్కడ ఉండేవాడిని. నెమ్మది నెమ్మదిగా ఒక బాలుడు స్కూల్‌కు రావడం మొదలు పెట్టాడు. ఆ తరువాత ఇద్దరు, ముగ్గురు అహ్మదీయులైనారు. ఆ తరువాత అక్కడికి ఒక మిషనరీ వచ్చాడు. ఆ తరువాత నా భార్య పిల్లలు వచ్చారు. నేను అక్కడ మొదటిసారిగా పండుగ నమాజ్ చదువించినప్పుడు కేవలం ముగ్గురమే ఉండేవారము. అయినా కూడ అక్కడ క్యాథలిక్ క్రైస్తవులు ఎంతో అందమైన చర్చిని నిర్మించిరి. మా ఇంట్లో దీపం వెలిగించుటకు కిరోసిన్ కూడ ఉండేది కాదు. కాని మిషనరీ ఇంట్లో జనరేటర్ ఉండేది. మోటర్ సైకిల్ ఉండేది. వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించబడేవి. మేము ఎక్కడికైనా వెళ్ళవలసి వచ్చినచో సైకిల్‌పై మాత్రమే వెళ్ళేవారము. ఫాద్రిలు మోటర్ సైకిల్ ద్వారా సుదూర ప్రాంతాల వరకు చేరుకునేవారు. ఎందుకనగా తూర్పు ఆఫ్రికాలో ఎక్కువగా అన్యారాధులు ఉండేవారు. అడవి జాతికి చెందిన తెగల వారు ఉండేవారు. ప్రారంభములో మన వారి పరిస్థితి కూడ ఇలాగే ఉండేది. కాని నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అక్కడ జమాఅత్ స్థాపించబడినది. ఆ ప్రాంతములోని విగ్రహారాధకులు ఇస్లాంను వ్యతిరేకించేవారు. కాని నేడు వారి పెద్ద పెద్ద పూజారులు కూడ ముస్లింలైనారు. అల్లాహ్ తాలా కృప వలన అక్కడ అనేక మస్జిద్‌లు గలవు. నేను ఉండే ప్రాంతము నుండి సుమారు 70 మైళ్ళ దూరంలో గల ఒక టమాలే పట్టణంలో మాత్రమే ఒక చిన్న మస్జిద్ ఉండేది. ఆ మస్జిద్‌లో సుమారు 100 మంది నమాజ్ సల్పేవారు. నేడు అక్కడ రెండు అంతస్థుల మస్జిద్‌ను నిర్మించినారు. ఆ మస్జిద్‌కు రెండు పెద్ద పెద్ద ప్రాంగణములు గలవు. ఇక్కడి మస్జిద్ కన్న పెద్దవి. జమాఅత్ అభివృద్ధి చెందుతుంది కావునే అక్కడ పెద్ద పెద్ద మస్జిద్‌లను నిర్మించడం జరుగుతుంది. ప్రజలు నమాజ్‌కు వస్తున్నారు. మస్జిద్ నిండిపోతుంది. ఎన్నో గ్రామాలు తరువాత కాలంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించాయి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ చాలా వేగముగా అభివృద్ధి చెందుతుంది.

**(రాబోవు సంచికలో)**

☆☆☆☆☆

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz